# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

Fifteenth day of the First Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 7th April, 1972.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

Sri N. Srinivasulu Reddy (Gudur):-I put the question (No. 1) Sir, but the Chief Minister is not in the House.

Mr. Speaker:-I am sorry. He has just now sent me a message that he is slightly indisposed and he will come as soon as possible. So I will take up this question, if he comes in time, at the end otherwise, I may have to postpone this question for tomorrow.

Sri C. V. K. Rao (Kakinada):—Tomorrow, some of us will not be here.

Mr. Speaker:—I hope the Chief Minister will come. I have said 'tomorrow' just by way of caution.

Sri C.V.K. Rao:—He could depute the Deputy Chief Minister. That also, you can instruct, because tomorrow there will be much more heavy work.

Mr. Speaker:—We shall see how we can manage. Sri C.V.K. Rao will please put the next question.

Sri C.V.K. Rao :—This question also concerns the Chief Minister, Sir.

Mr. Speaker :—Then we shall go to the next question, question No. 3, standing in the name of Sri Ch. Parasurama Naidu.

Sri Ch. Parasurama Naidu :—I put the question.

## FIRE STATION AT PARVATHIPURAM

3—

*1-A.Q.—Sri Ch. Parasurama Naidu:—Will the hon. Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the Jute Merchants Association of Parvathipuram offered through the Lions Club to contribute Rs. 50,000 for the establishment of a fire-station at Parvathipuram in Srikakulam District.

(b) whether it is a fact that the Government accepted the offer and agreed to open a fire-station at Parvathipuram if the Municipality agreed to provide a suitable land with a semi-permanent building to house the station;

(c) whether it is also a fact that the Municipality communicated a copy of the resolution agreeing to provide the land and building; and

(d) if so, whether the Government will be pleased to order immediately the establishment of the fire station at Parvathipuram?

The Minister for Home (Sri V. Krishnamurthy Naidu) :—(a) Yes Sir;

(b) It is proposed to open a Fire Station at Parvathipuram provided funds are made available.

(c) Yes Sir.

(d) The matter is under consideration of the Government.

Sri Ch. Parasurama Naidu :—Is it within the knowledge of the Home Minister that there is a communication from the Home Department that a fire station will be established at Parvathipuram on the provision of a piece of land and a semi-permanent building for the purpose? ·

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—మునిసిపాలిటీవారు లాండ్ ఇస్తామని రిజల్యూషను పాస్ చేసి పంపడము జరిగింది. 50 వేల రూ.లు జూట్ మర్చెంట్సు అసోసియేషనువారు ఇస్తామని చెప్పారు. 3 యూనిట్స్ ఫైర్ స్టేషన్సు ఓపెన్ చేయవలసి వుంటుంది. దానికి 4 లక్షల 27 వేల 900 కావాలని డైరెక్టరు ఆఫ్ ఫైర్ సర్వీసెస్ ప్రపోజలు పంపించారు. ఒక యూనిట్‌కి 1 లక్షా 53 కావాలి. వారు 50 వేలు యిస్తే ఇంకా 1 లక్షా 3 వేల 100 రూ.లు కావాలి. 226 వెహికిల్స్‌లో 157 ఓవర్ ఏజ్డ్, అండ్ అన్‌డిపెండబుల్ అయినవి. పార్వతీపురములో ఫైర్ స్టేషను ఏర్పాటు చేయాలనేది మంచి ఆలోచనే. ప్రభుత్వ కన్సిడరేషనులో వుందని మనవిచేస్తున్నాను.

Sri Ch. Parasurama Naidu :—Will the hon. Minister be pleased to see that there is already a commitment by the Government to open and establish the station on the provision of land and a building?

Sri V. Krishnamurthy Naidu :—If they fulfill the conditions, we will certainly open, if funds are available.

Sri Ch. Parasurama Naidu :- Fire-station, as it was the consensus of the House in the course of the debate last week, is a

matter of emergency. The expend ture required is only Rs. 1,50,000 out of which we provided Rs. 50.000 plus a site plus a semi-permanent building. Approximately a lakh of rupees have been provided by us. In this matter of an essential service, could the Government not afford to give an amount of Rs. 50 to 60 thousands ?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు :– వారు చెప్పిన దానిని దృష్టిలో పెట్టుకొని కన్సిడర్ చేస్తామని చెబుతున్నాను.

Sri Ch Parasurama Naidu :—When is the consideration likely to mature ?

Sri V. Krishnamurthy Naidu :—As early as possible.

Sri Ch. Parasurama Naidu:—'As early as possible' is too vague a reply. It is an emergent matter.

Mr. Speaker :—Whether it is vague or not, I cannot make the Minister to commit. The question hour is intended to elicit information. For that, what is it that I can do ? I am sure, the Minister, coming as he does from Srikakulam, will certainly have greater sympathy and he will see that the fire station is opened there very soon.

Sri Ch. Parasurama Naidu :—That is a matter of very serious doubt.

Sri C. V. K. Rao :- My friend is on the Opposition side. That gentleman is on the treasury benches.

Mr. Speaker :—Therefore, he can get the thing done sooner than being in the Opposition.

Sri D. Venkatesam (Kuppam) : -The Minister was pleased to inform the House that due to paucity of funds the work could not be taken up. At least has the Government come to the conclusion about the necessity of opening a fire station at Parvathipuram ?

Sri V. Krishnamurthy Naidu :—I have understood. We are considering the matter, because there is a necessity for the opening of a fire station.

Mr. Speaker :— We shall go to the next question. Have you got the answer for this Mr. Manik Rao ?

The Minister for Municipal Administration (Sri M. Manick Rao) :-- I request you, Sir, to postpone this question till tomorrow. I am getting further report in this matter.

Sri C. V. K. Rao :--This is a question that I have given on 20th of last month. I fail to understand whether the Minister has got information from the Municipality concerned. It is a matter which has been hanging for the last so many years. I would like to elicit that information, whether the Minister has got information from the Municipality or not ?

Sri M. Manick Rao :— I got a report. But knowing Mr. C. V. K. Rao, as I know, he wants more details. I require some more information and I am getting a further report. That is why I request postponement of the question.

Sri C. V K. Rao :--Let him give the report that is really available with him now. For the other things, he can communicate to me the information that he is going to get.

Sri M. Manick Rao :— Yesterday evening I discussed with the Secretary and asked him to get some more information. At present I do not have all the details and complete information with me. That is the only reason why I am requesting the Chair to postpone this question.

Sri C. V K. Rao :— That is not satisfactory to me, because, here, it is a question which has been put on the 20th of last month and by now information should have been got very easily. Whatever information is there at the disposal of the Minister, let him submit it. For further information, you can ask him, as and when he gets it, to submit it to this House or to me direct, Sir.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— 20వ తేది పంపిస్తే 7వ తేది వరకు ఇన్ఫర్మేషన్ రాలేదంటే రేపు మాత్రం ఎలా ఇవ్వగలరు ?

Sri C. V. K. Rao :— I submit no information has been got and the Minister and the Department concerned are trying to shield a rotten, inefficient municipal administration. That is my submission. There is no information what so ever that has been got from them. They cannot, I submit Sir, shield incompetent, inefficient and corrupt officialdom that now exists in Kakinada. That is my submission.

Sri M. Manick Rao :— I am sorry, Sir. I wanted a detailed report and I have deputed an officer to get more information. There is no question of hiding or shielding or any such thing in this respect. As you know, Sir, I am always ready with full information. This is the only first instance where I have not received full information. This is the only first instance where I have not received full report. I appeal to the Chair to postpone the question till tomorrow.

Mr. Speaker :-- While I sympathise with your difficulty, Mr. Manik Rao, the point raised is that this question was given as long back as 20th March and perhaps I must have admitted it on the same day. Now, today is 7th, i. e., 17 days intervened. What was your department doing ? You must pull up your Department. This is the most important occasion when members would like to elicit information through the question-hour. As you know, since we are adjourning from tomorrow, most of the members have been pressing me to see that the questions tabled are put and answered. May I take it that you do not have information on this ?

Sri M. Manick Rao :— Yes, Sir, at present.

Sri C. V. K. Rao :- He said just now that he has got some information. My submission is he cannot mislead the House. I do not have complaint against the Minister individually. He is collectively responsible. He cannot shield the department.

Mr. Speaker :—I shall go to the next question. Then you will have some time. At the end of the list of these questions, try to get from your Department as much information as possible.

Sri M. Manick Rao :—Sir, I am getting the whole report this afternoon. That is why I am requesting that the question may be postponed till tomorrow...

Sri C. V. K. Rao :—Sir, he said he had some information, that he had discussed the matter with the Secretary of the Department and then he is going to get more information from Kakinada. Let him give the information that he has. He seems to be shielding the Department. Whatever information is available, let him furnish, without holding the representatives of the people to ransom.

Mr. Speaker :—After all, if the Deparment or the Minister are trying to do it, at the most they can do it for another 24 hours (laughter). In view of the explanation of the Minister and the difficulty he is having. the only point is, would you consider the information being obtained tomorrow ?

Sri C. V. K. Rao:—have already explained to you in the Chamber that I shall not be available tomorrow. No member need tell the Speaker about his programme. but I told you and you were good enough to post the question for today. The only question is whether in a particular place electric lights are there or not, whether the people living in that area belong to the backward or exploited sections, and whether lights were put in 'smasanam'. Is that a very difficult question to answer ? I do not know what is wrong with the entire Municipal Administration.

Sri V. Srikrishna (Mangalagiri).—First of all, let him place the information that is with him.

Sri E. Ayyapu Reddy (Panyam): -Sir, the question hour, as you know, is to elicit information. Sri C. V. K. Rao says he knows everything. Where is the question of his getting information ?

Mr. Speaker:—No, No. Don't waste your time and don't waste my time....

Sri V. Srikrishna : - Let him place all the information available with the Minister.

Sri M. Manick Rao :—I have open mind, Sir. If any Officer has done anything wrong, I am going to take action. Whatever I had discussed with the Secretary, it is not enough to furnish the information..

Mr. Speaker :—There is absolutely no difficulty in getting the information by telepone whether lights have been put in Fishermen's colony and the other colony..

Sri M. Manick Rao : - Since two days, Sir, my Office is not able to get through to Kakinada on the telephone.

Sri A. Sreeramulu (Eluru) :—Do not we have the wireless system ?

Mr. Speaker :—Anyway we shall postpone it till tomorrow. Sri C. V. K. Rao may take the answer and then leave.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—ఒహెూ. రేపు కూడ రాకపోవచ్చు. రెండు రోజులనుండి ప్రయత్నం చేస్తుంటే ఫోన్స్ రేపెంటున్నారు.

Mr Speaker :—In a situation like this what do the members want me to do?

Sri C. V. K. Rao :—After all, the Secretary has got to get the information from the Municipality. Is the Minister saying that the Secretary could not get the information from the Fishermen's Colony and the Backward Classes Colony in Kakinada Municipality; whether the lights were put in the 'Smasanam'? చచ్చిపోయిన తరువాత పాతిపెట్టే చోట పెట్టారా? ఇతర చోట్ల పెట్టారా? - దానికి ఇన్ఫర్మేషన్ రాలేదా చెప్పమండి, దుమ్ములపేటలో లైన్లు లేవు దానిమీద ఏమి సమాధానం వచ్చింది?

Mr. Speaker :—If the Minister assures the hon. Members that lights will be put .....

Sri C. V. K. Rao :—Before I go to Kakinada...

శ్రీ యం. నాగిరెడ్డి (గురజాల) :—మంత్రిగారికి సమాధానం వచ్చిందో రాలేదో తెలుసుకొన్న తరువాత ప్రశ్న హౌస్ ముందుకు రాదా?

Mr. Speaker :—Certain period is prescribed in the Rules. We list the questions and it is for the Minister to furnish the information to the House. The previous procedure was that after getting the replies we are placing them before the House. To avoid the long delay, we are adopting this new procedure.

(Pause)

So, I shall postpone the question to tomorrow. If unfortunately Sri C. V. K. Rao is not there. the hon. lady Member behind him will take care of the matter.

### DEVELOPMENT OF KAKINADA PORT

5--

* 1-J Q.—Sri C. V. K. Rao : -Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) the total amount of loan sanctioned by the Government of India for the development of Kakinada Port in the Fourth Five Year Plan ;

(b) for what schemes is that amount to be spent and how much has been spent so far and the purpose for which it was spent ;

(c) whether a detailed statement showing the expenditure incurred towards (1) the dredging of approach channel (2) servey and investigation work and (3) navigational aids, for 1970-71 for Kakinada port will be placed on the table of the House,

(d) whether it is a fact that there is an outlay for Rs. 30.47 lakhs to be spent for Kakinada Port in 1971-72; and

(e) if so, what are the full particulars of the said outlay?

Sri M. Manik Rao :—(a) Rs. 100.00 lakhs.

(b) A statement is placed on the table of the House.

(c) A statement is placed on the table of the House.

(d & e) : A statement is placed on the table of the House.

## STATEMENTS PLACED ON THE TABLE

( Vide answer to Part (b) of the L. A. Q. No. 1-J *(S. No. 5)

| Sl. No. | Name of the scheme | | Fourth Five Year Plan Outlay 1969'74 (Rs. in lakhs) | Expenditure during 1970-'71 (Rs· in lakhs) | Expenditure from 1-4 '71 to 29-2-'72 (Rs. in lakhs) | Totat expenditure Cols. 4& 5 (Rs. in lakhs) |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | | (3) | (4) | (5) | (6) |
| 1. | Dredging the approach channel | .. | 24.00 | 14.84 | 18.07 | 32.91 |
| 2, | Realignment of Railway track and resumption of Railway land. | .. | 2.00 | 0.83 | 0·57 | 1.40 |
| 3. | Navigation aids· | .. | 8·00 | 1.34 | Nil | 1.34 |
| 4. | Development of loading hard area. | .. | 0.40 | 0.22 | 0·038 | 0·258 |
| 5. | Model studies including survey and investigation. | .. | 4.00 | 1.93 | Nil | 1.93 |
| 6· | Provision of four mechanised barges and one Water barge | ... | 15.12 | Nil | Nil | Nil |
| 7· | Renewal of dry dock gates. | .. | 0.50 | Nil | Nil | Nil |
| 8. | Extensson of groynes. | .. | 5·48 | 0.02 | 0.52 | 0.54 |
| 9. | Provision of slipway for repair of Port Craft. | .. | 5.00 | Nil | Nil | Nil |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 10. | EXPANSION OF THE PORT EAST WARD OF EX-BURMAH SHELL AREA. | | | | | |
| | (a) Capital derdging by Port dredgers including reclamation and formation of stacking area· | .. | 2.00 | Nil | Nil | Nil |
| | (b) Extension of road and rail | .. | 12.00 | 0.22 | 0·02 | 0.24 |
| | (c) Extension of water and power supply· | .. | 1.00 | 0.32 | 0.001 | 0.321 |
| | (d) Construction of wharf walls and jetties. | .. | 5.00 | Nil | Nil | Nil |
| 11. | Acquisition of a grab dredger. | .. | 15.00 | Nil | Nil | Nil |
| 12. | Procurement of additionol workshop machinery | .. | 0.50 | 0·11 | 0.11 | 0.15 |
| 13. | (i) Establishment of the execution of Plan works (7½% included in the above estimate) | .. | Nil | Nil | 0.04 | 0.04 |
| | (ii) Providing additional transit shed facilities at Kakinada Port. | .. | Nil | Nil | Nil | Nil |
| | Total | .. | 100.00 | 19.83 | 19.299 | 39.129 |

Answer to Part (c) of L. A. Q. No. *1-J Given Notice of by Sri C. V. K. Rao, M. L. A.

| Name of the work | Expenditure during 1970-'71 (Rs. in lakhs) |
|---|---|
| 1. Dredging the approach channel. | 14-84 |
| 2. Survey and investigation work. | 1-93 |
| 3. Navigational aids | 1-34 |
| Total Rs. | 18-11 lakhs. |

Answer to Parts (d and e) of L. A. Q. No. *1-J Given notice of by Sri C. V. K. Rao, M. L. A.

| Name of the Scheme | Outlay proposed for 1971-72 (Rs. in lakhs) |
|---|---|
| 1. Dredging the approach channel | 9.308 |
| 2. Realignment of Railway track and resumption of railway land | 0.58 |
| 3. Navigational aids | 0.25 |
| 4. Development of Loading hard area | 0.20 |
| 5. Model studies including survey and investigation | 0 75 |
| 6. Provision of four mechanised barges and one water barge | 13.032 |
| 7. Renewal of Dry Dock gates | Nil |
| 8. Extension of groynes | 1 50 |
| 9. Provision of a slipway for repair of Port Craft. | 0 20 |
| 10. Expansion of the Port Eastward of Ex-Burmah Shell area. | |
| (a) Capital dredging by Port Dredger including reclamation and formation of stacking area | 0.75 |
| (b) Extension of road and rail | 8.00 |
| (c) Extension of Water and Power supply | 0.50 |
| (d) Construction of wharf walls and jetties | 1.00 |
| 11. Acquisition of Grab Dredger | 1 00 |
| 12. Procurement of additional workshop machinery | 0.25 |
| 13. i) Establishment of the execution of Plan works (7 1/2% included in the above estimate) | 0.37 |
| ii) Providing additional transit shed facilities at Kakinada Port. | 1.72 |
| Total Rs. | 89.47 lakhs |

Sri C. V. K. Rao :—The statement concerns about the expenditure in the 4th five year plan. And now certain expenditure has been incurred in Kakinada port. I would like to know whether the Government would appoint a committee to see whether all this was properly undertaken or not.

Sri M. Manick Rao :—It is not necessary to appoint a committee because we sent the proposals to the Government of India where they have got technical people and those people approved all our estimates. And the survey is not only ours but the Government of India have got its own survey department and they have to give the particulars. On that basis only our State Government is doing If the hon. member wants particularly about any work, because we are getting the technical sanction and guidance from senior most Government of India officials..

Sri C.V.K. Rao :—The expenditure during 1970-71 on dredging the approach channel has been Rs ; 14.84 lakhs and the total amount has been about Rs. 18 lakhs. The question is whether this has been audited or not. If audited what were the salient remarks on that?

Sri M. Manick Rao :—I want a separate question.

Sri C. V, K. Rao :—No, Sir. Here is an expenditure. I wanted an investigation by a committee. He refuses. Now I want to know whether the expenditure has been audited or not. Will he not have the information as to whether a particular expenditure is audited or not?

Sri M. Manick Rao:—Already I have said that all these things are done under the guidance of the technical experts of the Government of India. Now the hon. member wants to know about audit. If he has got any report or a particular question or item, I want him to put another question.

Sri C. V. K. Rao :—I asked whether audit was done or not. Every thing is to be audited. If audit was done what are the comments of the audit. Should he not have that information?

Sri M. Manick Rao :—At present I do not have that audit report with me.

Sri C. V. K. Rao :—It is a most unsatisfactory answer. There is an expenditure for the fourth five year plan from 1969 to 1974. From 1969 onwards the expenditure has been incurred. Is he aware that these accounts are audited or not? If he is not aware he can say : 'I am not aware of the audit'.

Mr. Speaker :— You don't have the information with you. You can say that.

Sri M. Manick Rao :— I said, Sir.

Sri C. V. K. Rao : — I am sorry, Sir, the Minister is not aware whether the expenditure item is audited or not. I request through you whether he will be prepared to send to me at my address the audited statement on that expenditure in Kakinada port for 1969-70 and 1970-71 with all the remarks.

Sri M. Manik Rao :— Generally whatever the hon. members ask on that only I get information. If any further information is wanted by him if he asks.. .

Mr. Speaker :— He is now specifically asking that he wants audit report along with the comments, if it had been done.

Sri M. Manick Rao :— That, I will submit to him.

LANDED PROPERTY OF SRI NARASIMHA SWAMY DEVASTHANAM IN ARVAPALLI VILLAGE OR THE DEVASTHANAM IN TUNGADURTHI VILLAGE OF SURYAPET TALUK, NALGONDA DISTRICT

6—

* 2-D Q —Sri K. Madhusudhana Reddy (Chennur):— Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether Sri Narasimha Swamy Devasthanam in Aravapalli village or Devastanam in Tungadurthi village of Suryapet taluq; Nalgonda district are having any landed property in Vaddekothapalli village Jangon, taluq;

(b) the name of the person who is cultivating the said land and the lease amount fixed for the same;

(c) since how many years the said person has not paid lease amount or paddy; and

(d) the action taken to recover the said amount?

The Minister for Endowments (Sri Ch. S. R. V P. Murthi Raju) :—(a) Sri Pattabhi Ramaswamy Temple of Tungadurthi Village Suryapet Taluk Nalgonda Dt. is having landed property of 5.A.C.-3 Guntas Wet in Vadde-Kothapalli Village of Jangam Taluk.

(b) Sri N. Yethi Raja Rao of Vaddekothapalli Village is cultivating the said land. The trust board fixed the lease amount at Rs. 100 per acre per annum in 1967.

(c) Since 1967 the said person has not paid the lease amount.

Registered notice have been issued to Sri N. Yethi Raja Rao for payment of rents and the matter is being persued by the Department.

ఎ. నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా తుంగదుర్తి గ్రామములోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయానికి జనగామ తాలూకా లోని వడ్డే కొత్తపల్లి గ్రామములో 5 ఎకరాల 3 గుంటల భూమి వుంది.

బి. వడ్డె కొత్తపల్లి గ్రామస్థుడు శ్రీ ఎన్. ఎతిరాజారావు ఆ భూమిని సాగుచేస్తున్నాడు. ట్రస్ట్ బోర్డు 1967 నుండి ఎకరానికి వంద రూపాయల చొప్పున కౌలు నిర్ణయించింది.

సి. సదరు వ్యక్తి 1967 నుండి కౌలు మొత్తాన్ని చెల్లించలేదు.

డి. శిస్తుచెల్లించవలసిందిగా శ్రీ ఎన్. యతిరాజారావు గారికి రిజిష్టర్డు నోటీసులు యివ్వడం జరిగింది. ఈ శాఖ యీ విషయమును పరిశీలన చేస్తున్నది.

శ్రీ కె. మధుసూదనరెడ్డి :—ఆ కౌలుదారుకు ఎంత భూమివుంది? భూమి లేనివారికి కౌలుకు యివ్వాలి. భూమి ఉన్నవారికి యిస్తేవారు చేసుకుంటారా?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—వారికి ఎంత భూమి వుందో నాకు తెలియదు.

శ్రీ కె. మధుసూదనరెడ్డి :—దేవాదాయ శాఖనుండి భూములు కౌలుకు యిస్తే ఎటువంటి వారికి యిస్తారో దయ చేసి చెప్పండి.

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి మూర్తిరాజు :—పాట పాడిన వారికి యిస్తాము. ఎవరు ఎక్కువపాడితే వారికి యిస్తున్నారు.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—బకాయి 1967 సంవత్సరము నుండి వుందంటున్నారు. అంటే 5 సంవత్సరాలకు పైగా అవుతున్నది. 1967 నుండి యీ కౌలుబకాయియున్న ఆసామి నుండి ఎరియర్స్ రియలైజ్ చేయడానికి అవకాశముందని ప్రభుత్వము వూరుకొని వుందా?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు.—నోటీసెస్ యివ్వడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నోటీసెస్ సరే, 1967 నుండి బకాయి వున్న కౌలుదారు నుండి ఆ బకాయి రియలైజ్ చేయడానికి అవకాశమున్నది లేనిది తెలుసుకోకుండానే వుందా ప్రభుత్వం?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—నాకు తెలియగానే చెల్లించడానికి వెంటనే చర్యలు తీసుకొమ్మని వుద్యోగులకు చెప్పాను.

శ్రీ కె. మధుసూదనరెడ్డి :—నోటీసు ఎప్పుడు ఇచ్చారు? ఎన్ని సంవత్సరాలకు ఒకసారి కౌలుదారును ఏర్పాటుచేయడము జరుగుతుంది? కొత్త పద్ధతి ఏమైనా అవలంబిస్తారా? లేకపోతే ఒకసారి నిర్ణయించిన కౌలుదారు ఎప్పటికి వుంటాడా?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—ఒకసారి నిర్ణయించబడితే 6 సంవత్సరాలవరకు కదపడానికి వీలులేదు.

శ్రీ వంకా సత్యనారాయణ.—అధ్యక్షా, బకాయి ఎన్ని సంవత్సరాల నుండి వుంది? మొత్తము బకాయి ఎంత?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—1967 వ సంవత్సరం నుండి ఎకరానికి వందరూపాయల చొప్పున 5 సంవత్సరాలు అయింది. అంటే సుమారు రు. 2,500 లు అవుతుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అక్కడ ఎంత మంది కౌలుదారులు వున్నారు? వెట్ అండ్ డ్రై భూములు ఎంత?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—ఒక్కరే కౌలు దారు. వెట్ 5 ఎకరాల 3 గుంటలు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—నోటీసు ఎప్పుడు ఇచ్చారు ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—1963లో ఇచ్చారు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—వేలం పాటలేకుండా దేవాలయాల భూములు ఆర్బిట్రరీగా ఎవరికైనా కౌలుకు ఇచ్చినట్లుగా ప్రభుత్వదృష్టికి తెచ్చినట్లయితే ఆవి కాన్సిల్ చేస్తారా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—ఆక్టు ప్రకారంగా చేయడానికి వీలులేదు. సొమ్ము ఇవ్వకపోతే మాత్రం కాన్సిల్ చేయవచ్చును.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—ఎవరు హెచ్చుగా పాడితే వారికే ఇస్తున్నా మన్నారు. ఇప్పటికి అదే విధానం ఉన్నదా ?

శ్రీ సి. హెచ్. ఎస్ ఆర్ వి. పి. మూర్తిరాజు :—అవును ఒక సారి ఇచ్చినతరువాత అది మార్చడానికి వీలులేదు.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—వేలం పాటలో ఎక్కువ కౌలుకు భూస్వాములు పాడుతున్నారు. అలా భూస్వాములు కౌలుకు పాడకుండా ఏర్పాటుచేస్తారా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు:—ఆటంకం చేయడానికి ఎవరికీ అధికారం లేదు.

(House adjourned for fifteen minutes)

(The House re-assembled at Nine fifteen (9-15) a. m.)

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWER TO QUESTIONS

శ్రీ డి. వెంకటేశం :—ప్రస్తుతం ఆ భూమి 6 సంవత్సరాలకు కౌలు ఇచ్చామని చెప్పారు. ఆ పాటలో ఎంతమంది పాల్గొన్నారు. 6 సంవత్సరాల క్రితం ఆ భూమి ఏ రేటుకు ఎండోమెంటువారు కౌలుకు ఇచ్చారు ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తి రాజు :—ఈ భూమి మాత్రం పాటద్వారా ఇవ్వలేదు. ఇది వారి స్వాధీనంలోనే ఉంది. 1967 వ సంవత్సరంలో ట్రస్టీ వారు 100 రూపాయలు నిర్ణయించి వారికి ఇచ్చారు.

శ్రీ డి. వెంకటేశం :—ఒక యూనిఫారమ్ ప్రొసిజరు ఉందని అన్నారు. అలాంటప్పుడు ఈ భూమి ఎన్ని సంవత్సరాలుగా కౌలుదారు చేతిలోవుంది ? అలాంటప్పుడు మన ఎండోమెంట్సువారు ఈ భూమిని అతని చేతినుంచి తీసుకొని ఇచ్చే ఏర్పాట్లు ఏమైనా చేస్తారా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—వారివద్ద 25 సంవత్సరాల నుంచి ఉంది. దీనికి రేటు మాత్రం 1967 వ సంవత్సరంలో నిర్ణయించబడింది.

అప్పటినుంచి ఆ రేటు ప్రకారంగా ఇవ్వలేదు కాబట్టి వెంటనే ఇమ్మని ఒక నోటీసు ఇవ్వడం జరిగింది నాకు తెలిసిన వెంటనే అసిస్టెంటు కమీషనరు గారికికూడా కబురుచేసి వెంటనే చర్య తీసుకొని వారిని తొలగించడానికికూడా ప్రయత్నం చేయమని చెప్పడం జరిగింది

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :—61 వ సంవత్సరంనుంచి యింతవరకూ శిస్తు కట్టలేదు. ఎవరో పెద్దవారై ఉంటారు. అందుచేత మన ప్రభుత్వం ఏమీ అనలేక పోతున్నదేమో మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :— పెద్దవారైనా చిన్న వారైనా భూమిమీదవున్న వారిని తొలగించడానికి అధికారం మనకు అంత తేలికగాలేదు దానికి ఒక పద్ధతిఉంది. దాని ప్రకారం చర్యలు తీసుకోబడు తున్నాయి.

శ్రీ ఆర్. నర్సింహరామయ్య (హాస్నపర్తి) :— అద్యాకా 67 లో వారు స్వాధీనంచేశారు భూమిని. 68 లో ఆ బకాయి క్రింద నోటీసు ఇచ్చారు. ఆ నోటీసు యిచ్చినవారు ఎండోమెంటువారే కదా. అది తెలిసివుండికూడా భద్రాచలం ట్రస్టు బోర్డుకు వారిని చైర్మన్ చేశారు. దీనికి వారికి సంబంధం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని మంత్రిగారు చెబుతారా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :— ఇప్పుడు అంగున కాదు.

శ్రీ కె. మధుసూధనరెడ్డి :— 1967 నుంచి 100 రూపాయలు ఏర్పాటు చేశారని మంత్రిగారు సెలవిచ్చారు. వారు ఇంతకుముందు 20 సంవత్సరాల నుంచి ఉంటున్నదని సెలవిచ్చారు. లోగడ ఏమైనా కౌలు ఇచ్చారా ? ఎంత ఇచ్చారు ? ఇది చర్చకు పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఆయన ఒక భూస్వామి. గత 10 సంవత్సరాలు ఆయన, ఆయన భార్య ఎమ్. ఎల్. ఏ గా ఉన్నారు. నాకు తెలిసినంతవరకు ఒకసారి ఎండోమెంటువారు 69 లో నోటీసు ఇస్తే ఎండోమెంట్సు అధ్యక్షుని నానా అవస్థలు పెట్టడం జరిగింది కనుక ఇది డిస్కషన్‌కుపెట్టి సత్వరమే వసూలుచేయడానికి ప్రభుత్వం చర్య తీసుకొని తిరిగి వేలం పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— 68 లో నోటీసు ఇచ్చారు. అయితే ఈ నాటికి ఇంకా కట్టలేదు. ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వదిలిపెట్టింది. By force they are collect ng. ఒక సంవత్సరం డ్రాట్ ఏరియాస్‌లో ఇవ్వకుంటే బలవంతంగా వారు వసూలు చేస్తున్నారు. అందరికి ఒకే రూల్సు వర్తించవా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :— మానేజింగు ట్రస్టు వారు నోటీసు ఇస్తే 25 సంవత్సరాల నుంచి ఇవ్వవలసినది అంతా యిదివరకే ఇచ్చివేశాననని రిప్లయి ఇవ్వడం జరిగింది. 67 లో దీనికి రేటు ఫిక్సు చేయడం జరిగింది. అప్పటినుంచి ఇవ్వలేదు కాబట్టి దానికి తగినచర్యలు తీసుకొంటున్నాము.

వెంటనే ఇవ్వకపోతే భూమికూడా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సీలింగ్ ప్రకారంగా 5 ఎకరాల భూమి ఆయన చేతిలో ఉంది ఇది కాకుండా ఇంకా ఆయన చేతిలో ఉందా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—అది తెలియదు

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఈ 25 సంవత్సరాలనుంచి సేద్యం చేసుకుంటున్నారు. ఇదివరకు ఎప్పుడైనా కౌలు చెల్లించారా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :—చెల్లించారని వారు రిప్లయికూడా ఇచ్చారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—రిప్లయి ఇవ్వడం ఏమిటి ? అది చెల్లించారో లేదో గవర్నమెంటుకు తెలియదా ?

శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు :— అప్పటికి ట్రస్టులు కాకుండా పూజార్ల క్రింద ఉండడంవల్ల వారికి ఇచ్చేశామని వారు రిప్లయి ఇవ్వడం జరిగింది.

## Number of Registered unemployed Persons

7—

*I-G. Q. Sri C. V. K. Rao :—Will the hon· Minister for Labour be pleased to to state :

(a) the total number of registered unemployed on the live list of the Employment Exchanges in the State for the year 1971;

(b) whether it is a fact that the management has not disbursed the schorlarships to the students for the last seven years;

(c) whether it is also a fact that the management has obtained the signatures of the students in the acquittance register at the time of filing applications for scholarships; and

(d) whether it is also a fact that some of the signatures of the students are forged?

The Minister for Labour (Sri ·T. Anjiah) :—(a) 3,39,163 as on 31-12-1971.

(b) Yes, Sir.

(c) Increase in the number of passed-out students from the Colleges/High Schools/Training Institutions etc. resulting in more number of job seekers entering the employment market.

More number of unemployed persons sought the assistance o the Employment Exchange in getting Employment.

(d) 2,44,642 persons.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఇప్పుడు ఈ అన్ఎంప్లాయిమెంటు రిలీఫ్ కలుగజేయడానికి ప్రభుత్వం కుటుంబములో ప్రభుత్వోద్యోగులు లేనటువంటివారికి ఒక్కొక్క ఉద్యోగం కలుగజేస్తామని అన్నది. ఆ సందర్భంలో ఈ ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి రిజిస్టరులో డేటా ఏమైనా సిద్ధంగా ఉంచారా? అటువంటి వారికి ఉద్యోగాలు కలుగజేశారా? కలుగజేస్తే ఎంతమందికి కలుగజేశారు?

శ్రీ టి. అంజయ్య :—వన్ జాబ్ పర్ వన్ ఫ్యామిలి అని 1971 మే లో చేశాము. మెట్రిక్యులేషను 1,09,812, ఇంటర్మీడియట్స్ 35,332, గ్రాడ్యుయేట్స్ 18,270, పోస్టు గ్రాడ్యుయేట్స్ 3 566, మెడికల్ గ్రాడ్యుయేట్స్ 1,718, ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్ 2,546, నేషనల్ సివిల్ ఇంజనీరింగు 2,925, ఎల్. ఎమ్. ఇ. 1,431, ఎల్. ఎమ్. ఎ. కె. 2,282 ఇప్పుడు ఈ డేటాలో ఉన్నారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఇటువంటి లాంగ్ స్టేట్మెంట్ ఉన్నప్పుడు అది టేబుల్ మీద పెట్టడం బాగా ఉంటుంది. మాకు ఆ డేటా యిక్కడే వ్రాసుకోవాలి. ఇక్కడే వినాలి. తరువాత అడగవలసి ఉంటుంది. టేబిల్ మీద పెట్టకుండా యిటువంటి డేటా యివ్వడం కొంచెం అనుమానించవలసి వస్తుంది.

Mr. Speaker :—For the main question, he has given all the information.

Sri A. Sriramulu :—Is the Government contemplating grant of any allowances to these skilled and technically qualified unemployed persons?

శ్రీ టి. అంజయ్య :—ప్రస్తుతం ఏమీ లేదు. ప్రపోజల్ లేదు.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—లోగడ టెక్నికల్ క్వాలిఫైడ్ యింజనీర్స్‌కు కొన్ని కంట్రాక్ట్స్ యిస్తామని, కొన్ని సౌకర్యాలు వసతులు కల్పిస్తామని చెప్పారు. లైవ్ రిజిష్టర్‌లో ఉండాలంటే ప్రతి మూడు నెలలకు ఒకసారి రెన్యూ చేసుకోవాలి. మూడు నెలలకు ఒకసారి కావాలంటే ఉద్యోగం లేకపోగా ఖర్చులు పెట్టవలసి వస్తున్నది. అందువల్ల 6 నెలలకు ఎక్స్టెండ్ చేసే సదుపాయం కలుగజేస్తారా?

శ్రీ టి. అంజయ్య :—ఆలోచిస్తాము.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఇప్పుడు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయించుకొన్నప్పటికి ఉద్యోగానికి అప్లికేషన్ పెట్టినప్పుడు మళ్లీ ఎక్స్ఛేంజ్‌కి వచ్చి ఆ లిస్ట్‌లో పేరు చేర్పించుకొనిపోయే పద్ధతివల్ల ప్రతి సారి రావడం చాల కష్టం, చాల ఖర్చు. అక్కడ లంచాలు కూడ ఎక్కువ అయినాయి. అందువల్ల ఎంప్లాయిమెంట్‌లో రిజిష్టర్ చేయించుకొన్నటువంటి కార్డ్ చూపిస్తేనే యింటర్వ్యూకు వెళ్ళే అవకాశం కల్పిస్తారా?

శ్రీ టి. అంజయ్య :—మంచిది ఆలోచిస్తాము.

శ్రీ ఎస్. నాగిరెడ్డి: —ఆలోచించేటంతటిది కాదు. ఎంప్లాయిమెంట్ కు పదూడు నెలలకు ఒకసారి రెన్యూయల్ కు రావాలి. ఉద్యోగానికి ఎన్నిటికి వెడితే అన్నిటికి వచ్చి ఆఫీసు చుట్టూ తిరిగి కార్డ్ తీసుక వెళ్లాలి. డైరక్ట్ గా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కార్డ్ చూపిస్తే, అప్లికేషన్ తో పాటు యింటర్వ్యూ చేసే అవకాశం కల్పించడానికి ప్రభుత్వానికి ఏమి కష్టం లేదు. ఆలోచించవలసిన అవసరం లేదు ఆర్డర్స్ యిస్యూ చేస్తారా?

శ్రీ టి. అంజయ్య: —ప్రజెంట్ ప్రాక్టీస్ చూస్తే మేనేజ్ మెంట్ వారు నోటీసు పంపిస్తారు. పంపించిన నోటీసు వారికి చెప్పకుండా కాన్ డిడేట్ కు యింటిమేట్ చేస్తూనే ఉన్నారు.

## Grants to Private Hostels in Kota Panchaya Samithi

8—

* I. S. Q.—Sri N. Sreenivasulu Reddy (Gudur):—Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government have issued orders withdrawing the powers of Kota Panchayat Samithi regarding the disbursement grants to of the Priviate Hostels and

(b) if so, what are the reasons for the issue of the said Memo?

The Minister for Social Welfare (Sri M. V. Krishna Rao :—(a) No, Sir. No orders were issued withdrawing the powers of Kota Panchayat Samithi. However, in respect of some institutions, orders were issued for the payment of grants directly by the Zilla Parishad to avoid delay.

(b) Orders were issued with a view to save delay in the payment of grants to these institutions.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి: —ఒక హాస్టల్ మేనేజరువచ్చి నేరుగా ప్రభుత్వానికి అర్జీ యిచ్చినందువల్లన ఆ అర్జీమీదనే ఆర్డర్ వేసినారా, జిల్లాపరిషత్ నుంచి ఫండ్స్ యివ్వమని. కోట సమితికి సంబంధంలేకుండా. లేకపోతే కలెక్టరుమగాని, డైరక్టర్ నుగాని అర్జీలోవున్న విషయాన్ని గురించి విచారించి యిచ్చారా?

శ్రీ ఎమ్. కృష్ణారావు: —కోట పంచాయితి సమితికి యిచ్చిన నిధులు వర్రమంగా వారికి యివ్వడంలేదని పిటిషన్ పెట్టడంవల్ల యివ్వడం జరిగింది ఒకసారి వారు చెక్ కూడ యిచ్చారు. ఆ చెక్ ఆనర్ కాలేదు, మా నిధులు కోట సమితికి అడ్జస్ట్ అయినప్పటికి వారు చెక్ యిస్తే వారి చెక్ ఆనర్ కాలేదు. అందుకని వారు అప్లికేషను పెట్టారు. అందుకని డైరక్ట్ గా డబ్బు యివ్వమని ఆర్డర్స్ యిచ్చారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి: —కేవలం చెక్ మారలేదని జనార్ధనరెడ్డి అనే వ్యక్తి అర్జీ పెట్టినంత మాత్రాన ఆ అర్జీమీదనే ఆర్డర్ వేసినారా, కలెక్టరును గాని డైరక్టరునుగాని విచారించి ఆ విధంగా ఆర్డర్ వేసినారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—కోట పంచాయితీ సమితివారు పెటిషన్ పెట్టినారు. ఇవన్నీ ఎంక్వయిరీ చేస్తున్నారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :— ముందు ఆర్డర్స్ యిచ్చి తరువాత ఎంక్వయిరి చేయడం అనేది న్యాయమేనా ? ఇప్పుడు ఆ మెమొను కాన్సిల్ చేస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—వారికి డబ్బు అందాలి కాబట్టి ముందు ఆర్డరు వేసినమాట నిజమే. తరువాత ఏదైనావుంటే తెలుసుకొని చేయవచ్చు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—చెక్ ఆనరు కాలేదు అని అర్జీ వచ్చినది. ఆనర్ అయినదో లేదో ఎంక్వయిరిచేసి ఆర్డరు యిస్యూ చేశారా ? ఎంక్వయిరి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదా లేదా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఎంక్వయిరి చేయాల్సిన మాట వాస్తవమే గాని ఎంక్వయిరిచేసి వారి రిపోర్ట్ వచ్చేసరికి అక్కడి విద్యార్థులకు కావలసిన భోజనం ఏర్పాటుచేయాలి కాబట్టి ముందు యిచ్చాము

శ్రీ వి. శ్రీకృష్ణ :—అర్జీలోవున్న విషయాలు వాస్తవం అవునో కాదో తెలుసుకోకుండా ఆర్డర్ ఎలా వేస్తూ ఉంటారు ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—వాస్తవం అని నమ్మారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—వారు పెట్టిన అప్లికేషన్‌లో ఉన్నటువంటి వాస్తవం అవునో కాదో తెలుసుకోకుండానే వాస్తవం అని నమ్మాము అని అంటున్నారు. విత్ అవుట్ ఎంక్వయిరి వాస్తవం అని నమ్మడం సరైనదేనా ?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :—ఎంక్వయిరి చేస్తున్నారు. ముందు ఏదో విధంగా వారికి సహాయం జరగాలి. అందుకని జిల్లాపరిషత్ నుంచి యివ్వమని చెప్పారు. తరువాత ఎంక్వయిరికి వేశారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—ఇప్పటికే నిధులు సమితికి హాండ్ ఓవర్ అయిపోయినాయి. చెక్ యిచ్చేసి ఉన్నారు. జిల్లాపరిషత్ నుంచి మళ్ళీ ఫండ్స్ తెచ్చి యిచ్చేది ఏమిటో అర్థంకావడంలేదు. జనార్దనరెడ్డి కేవలం పలుకుబడితో నేరుగా గవర్నమెంటుతో ఆర్డర్ వేయించుకొన్నది యదార్థమేనా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :–14–6–71 వ తారీఖున చెక్ యిస్యూ చేశారు. కోట సమితి వారు. చేస్తే డబ్బులేక 23–7–71 న అది ఆనర్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—జనార్దనరెడ్డిగారి అర్జీలోవున్న విషయం. డైరక్టరుగారు యిచ్చిన రిపోర్టు, కలెక్టరుగారు యిచ్చిన రిపోర్టు కాదు. కనీసం కలెక్టరుగారిని టెలిఫోన్‌లో అయినా కంటాక్ట్ చేశారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—లేదు. ముందు యిమిడియేట్‌గా యిస్యూ చేయమంటే వేశాము.

శ్రీ సి. వి. కె. రావు :—డబ్బు యిచ్చేటటువంటి కోట పంచాయితీ సమితిదా? లేకపోతే గవర్నమెంట్‌దా? ఆ రెస్పాన్సిబిలిటి కోట పంచాయితీ సమితి నిర్వర్తించనప్పుడు ఆ అపాయింటీన్ నిర్వర్తించేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నదా? లేకపోతే నవర్స్ డిస్‌పర్స్ చేసేటటువంటి బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నదా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—సమితి బాధ్యత ఉన్నది. వారు సక్రమంగా చేయలేదు అనుకొన్నప్పుడు డైరెక్ట్‌గా ముందు డబ్బు యిప్పించే ఏర్పాటుకూడ ప్రభుత్వంమీద ఉన్నది.

Sri C. V. K. Rao:—I am saying that the Government has favoured that particular individual.

శ్రీ డి. వెంకటేశం :—11-3-72 న సిం ఒక్టి వచ్చింది అన్నారు. వరుస్స సర్వీనియోగం కాసందుక ఈ ఆర్డర్స్ యిచ్చాము అన్నారు. సర్వీనియోగం కాలేదని ఏమైనా బుజువు చేసేదానికి ఎంక్వయిరీ కండక్ట్ చేశారా? దానివల్ల తేలిన యదార్థం ఏమిటి?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—చేస్తున్నాము.

శ్రీ [illegible] రంగరామనాయుడు :—[illegible] యూనిట్‌కు ఉండే పవర్ పిటీల్‌డ్రా చేసి ముందుగానే ఎంక్వయిరీ చేసి [illegible] గేషన్స్‌లో సబ్‌స్టెన్స్ ఉన్నదని తెలుసుకొని ఆర్డర్ చేశారా? తెలుసుకోకుండా ముందే ఆర్డర్ చేశారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ముందు ఎంక్వయిరీ చేయకుండా ఆర్డర్ చేస్తే, ఎంక్వయిరీస్ రిపోర్ట్ వచ్చేలోపల ఆలస్యం అవుతుంది. ముందు అక్కడ డిస్‌బర్స్ మెంట్ కావాలి. కాబట్టి డబ్బు జిల్లా పరిషత్‌కు యివ్వమని ఆర్డర్స్ వేశారు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఎంక్వయిరీ చేస్తున్నాము అంటున్నారు. ఇప్పుడు ఎంక్వయిరీ ఏ స్టేజ్‌లో ఉన్నది చెపుతారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—దానికి సంబంధించిన రికార్డ్స్ అన్నీ పరిశీలన చేసి రిపోర్ట్ పంపిస్తామని డిస్ట్రిక్ట్ సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసర్‌గారు రిపోర్ట్ చేశారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఇప్పుడు ముందు చేసే ఎంక్వయిరీ చేస్తున్నాము అన్నారు. ఎంక్వయిరీలో పెట్టిన యలిగేషన్స్ తప్పు అని, ప్రభుత్వం ఆర్డర్ వేయడంకూడ తప్పు అయిందని తేలితే ఎవరిమీద ఏ చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—చర్య తీసుకుంటాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పంచాయితీ సమితి ఒక పార్టీ. హాస్టల్ మేనేజర్ ఒక పార్టీ. పంచాయితి సమితి మీద హాస్టల్ మేనేజర్ యలిగేషన్ పెట్టారు. పంచాయితి సమితి మీద హాస్టల్ మేనేజర్ యలిగేషన్ పెట్టినప్పుడు, బాధ్యత గలిగినటువంటి, స్వపరిపాలన సంస్థమీద యలిగేషన్ వచ్చినప్పుడు ముందు ఎంక్వయిరి చేసి యాక్షన్ తీసుకోవాలి. ఆ చెక్ ఆనర్ అయిందా లేదా అనేది ఫోన్‌లో

తెలుసుకోవచ్చు. ఇతరచోట్ల పెటిషన్స్ వస్తే ఆ పెటిషన్స్ పై యిట్లాగే తీసుకుంటారా?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—ఇదివరకు తీసుకొన్నారు. విశ్వారాంపల్లి లింగంపురం జిల్లా తాళ్లరేవు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కూడా తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—14-3-71 వ తేదీన జరిగిన దానికి, జనార్దన రెడ్డిగారు యిచ్చిన అర్జీమీద ఆర్డర్ వేయడానికి కారణం ఏమిటి? కాన్సిల్ చేస్తే ఫ్రంజే 71 లోనే కాన్సిల్ చేసి ఉండాలి కదా? పైగా జనార్దనరెడ్డి ఒక హాస్టల్ మేనేజర్. 5 హాస్టల్స్ తరఫున అర్జీ యిస్తే 5 హాస్టల్స్‌కు ఒకదే విధమైన ఆర్డర్‌ను జనార్దనరెడ్డి యిచ్చిన పెటిషన్ మీద యిచ్చినారా లేదా?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—రిప్రజెంటేషన్ మీద వేసినారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి :—5 హాస్టల్స్ మేనేజర్స్ కోరలేదు కదా? ఒక హాస్టల్ మేనేజర్ కోరితే 5 హాస్టల్స్‌కు ఆ ఉత్తరువు వేయడానికి కారణం ఏమిటి?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—వారికి యిమిడియేట్‌గా డిస్ట్రిబ్యూట్ చేయాలనే ఉద్దేశ్యంతోనే అంతకంటే ఏమి లేదు.

శ్రీ వై. వెంకటరావు :—అప్పుడు త్వరితంగా చెక్ యిచ్చారు. ఓటువారు యిన్వెస్టిగేట్ చేస్తాము అన్నారు. ఇన్వెస్టిగేషన్ ఎప్పుడు కమెన్స్ చేశారు? దాని ప్రోగ్రెస్ ఏమిటి? దాని ఫాలో అప్ యాక్షన్ ఎంతవరకు చేశారని కనుక్కొన్నారా? దాని విషయంలో చెప్పండి.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—ఇన్వెస్టిగేట్ చేసి రిపోర్ట్ పంపించమని అడిగారు.

శ్రీ వై. వెంకటరావు :—నేను అడిగింది టైమ్ ఫాక్టర్. దాని ప్రోగ్రెస్ ఏమిటి? ఎప్పుడు కమెన్స్ చేశారు? అది మాకు కావాలి.

శ్రీ యమ్.వి. కృష్ణారావు :—16 జనవరి 72న పెటిషన్ పెట్టారు. ఆర్డర్సు వేసి ఎంక్వయిరీ పంపడం జరిగింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—జనార్దనరెడ్డిగారు ప్రైవేటువి 5 హాస్టల్సు నడిపిస్తున్నారన్నారు. దానికేమైనా రిజల్యూషన్ ఉన్నదా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో—ఒక్కొక్కరికి అయిదు హాస్టల్సు ఉండవచ్చునని ఉన్నదా? అట్లా బిజినెస్ చేయవచ్చునని ఉన్నదా?

## SHIFTING OF KORIMERLA GIRLS HOSTEL TO INDUKURPET IN NELLORE DIST.

10—

*2-HQ.—Sri N. Sreenivasulu Reddy:—Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the Director of Social Welfare in his Proceedings No D. Dis 1971-72 dated 25-2-72 has ordered to shift the girls hostel at Korimera to Indukurpeta in Nellore District;

(b) if so, the reasons for shifting the hostel at the fag end of the school year;

(c) whether the Director of Social Welfare is competent to issue the said order without bringing it to the notice of the Government; and

(d) whether any efforts were made to improve the strength of the hostel at Korimela?

Sri M. V. Krishna Rao:—(a) Yes, Sir.

(b) As against the sanctioned strength of 35 there were only four boarders. It was considered uneconomical to run a hostel with four boarders. As the number of boarders was negligible, the shifting did not cause much inconvenience.

(c) Yes, Sir.

(d) Yes, Sir. But the efforts proved futile.

శ్రీ యస్ శ్రీపాపులురెడ్డి:—దానిమీద రిపోర్టు వచ్చిన తరువాత యిస్తారా?

శ్రీ యమ్. వి. కృష్ణారావు —ఇస్తాము.

### CONCESSIONS TO BACKWARD CLASSES

11—

*2-I. Q.—Sarvasri C.V.K. Rao, A. Sreeramulu, Smt. J. Eswari Bai. and Sri B. Ratnasabhapathy (Rajampet):—Will the hon. Minister for Social Welfare be pleased to state:

(a) whether the Supreme Court has given its decision on the appeal of the Andhra Pradesh Government regarding the concession to backward classes;

(b) if so, whether a copy of the same will be placed on the Table of the House; and

(c) whether Government have issued a G.O. in this regard, if so, whether a copy of it will also be placed on the Table of the House?

Sri M. V. Krishna Rao:—(a) Yes Sir. The Supreme Court upheld the list of Backward Classes and the concessions given to them.

(b) Two copies of the Judgement of the Supreme Court are placed in the Andhra Pradesh Legislature Library for reference of members.

(c) No Sir. Orders will be issued shortly.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—దీనిమీద మంత్రిగారు స్టే యిచ్చారుగదా ?

శ్రీ యమ్.వి. కృష్ణారావు :—ఇచ్చాము. స్టే యిచ్చేటప్పటికే షిఫ్ట్ చేశారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—కన్సెషన్స్ ఇచ్చామన్నారు. ఏమేమి కన్సెషన్స్ యిచ్చారు ? ఆ జడ్జిమెంటు కాపీకూడ యివ్వాలి.

శ్రీ యమ్. వి. కృష్ణారావు :—జడ్జిమెంటు కాపీ 60 పేజీలున్నది, లైబ్రరీలో పెట్టాము. గవర్నమెంటు యిచ్చిన కన్సెషన్స్ వారు అప్‌హోల్డు చేశారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఏమేమి కన్సెషన్స్ యిచ్చారు ?

శ్రీ యమ్. వి. కృష్ణారావు:—జి. ఒ. ఇష్యూ చేశారు. 60 లక్షలు ప్రొవైడ్ చేయడం అది అలాట్‌మెంటు చేయడంకూడ జరిగింది. స్టూడెంట్సు ఎఫెక్టుకాకుండా స్కాలర్‌షిప్స్ యిచ్చారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఆ 60 పేజీల జడ్జిమెంటు కాపీ బల్లమీద పెట్టండి.

శ్రీ యమ్. వి. కృష్ణారావు :—బల్లమీద పెడతాము.

శ్రీ టి. పురుషోత్తమ్‌రావు (వర్ధన్నపేట) :— మెంబర్సుకు సర్క్యులేట్ చేయిస్తే మంచిది.

Mr. Speaker :—The Hon'ble Minister may consider the request of the hon. Member.

### CO-OPERATIVE SPINNING MILL AT NELLORE

12—

* 2-0 Q.—Sri N. Sreenivasulu Reddy :—Will the hon. Minister for Handlooms & Co-operative Factories be pleased to state :

(a) when will the Co-operative Spinning Mills at Nellore start production ;

(b) what is the cost of the project ;

(c) how many persons belonging to Andhra Pradesh were provided employment under different categories of establishment in the Co-operative Spinning Mills at Nellore ; and

(d) the number of persons from other States employed in each category ?

The Minister for Handlooms and Co-operative Factories (Sri G. Rajaram) :—(a) Nellore Co-operative Spinning Mills has started production from 1-6-171.

(b) Rs. 80.40 lakhs.

(c) & (d)

The particulars are as follows:—

(i) Workers:

| | |
|---|---|
| From Andhra Pradesh | 144 |
| Telugu speaking Burma repatriates. .. | 119 |
| Ceylon repatriates .... | 40 |
| From Tamil Nadu .... | 10 |
| | 313 |

(ii) Office staff:—

All are from Andhra Pradesh, except one who belongs to Tamil Nadu.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—ఆంధ్ర ప్రదేశ్‌నుంచి కాకుండా ఇతరచోట్ల నుంచి తీసుకొనుటకు ఎందుకు అనుమతిస్తున్నారు ?

శ్రీ జి. రాజారాం:—తమిళనాడునుండి పదిమందిని తీసుకొన్నారు. వారు ప్రత్యేకంగా స్కిల్డు లేబరు, ఫ్యాక్టరీకి అవసరం కాబట్టి అలా చేశారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—తమిళనాడువారిని ఇక్కడపనికి తీసుకొన్నారు. ఇక్కడవారిని తమిళనాడులో కూడ తీసుకొంటున్నారా ?

శ్రీ జి. రాజారాం :—ఇక్కడనుంచి చాలామంది ఉన్నారు అక్కడ.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS.

Mr. Speaker :—I will take up the questions to be answered by the Chief Minister at the end.

Sri V. Krishna Murty Naidu :—I requested that the question (No. 12 B) be postponed for tomorrow.

Mr. Speaker :—We will take it up to-morrow.

Sri C. V. K. Rao :—Tomorrow is today, as stated. We also requested you that it should be posted for today.

Mr. Speaker :—That is true. I remember to have stated that I will take it up either on the 7th or on the 8th. I was not sure whether it was ready for listing out in the question paper. Afterwards, the Minister requested me that he will be in full possession of the details by 8th. But by then the Question was published in the list. So, I will take up to-morrow.

Smt. J. Eswari Bai :—Please see that it is not postponed.

Mr. Speaker :—No. No. To-morrow the Minister for Home will have to answer.

Sri V. Krishnamurty Naidu :—Yes.

Sri C. V. K. Rao :—We have also given one more question connected with this in the name of Sri Nagi Reddi. Both may be clubbed together.

Mr. Speaker :—In fact I did it already.

ARREST OF SRI RAMANA ALIAS CHITTIBABU

S.No. 12-C

* 3-L Q.—Sarvasri V. Srikrishna, S. Papi Reddy, C. V. K. Rao Vanka Satyanarayana and M. Nagi Reddy:—Will the hon. Minister for Home be pleased to state ;

(a) whether Sri Ramana Alias Chittibabu a student of B. Sc., class belonging to Srikakulam District was arrested at Visakhapatnam on 18-2-1972 ;

(b) if so, whether he was produced before any judicial court ; and

(c) if so when ?

Sri V. Krishnamurthy Naidu :—(a) The Superintendent of Police, Vizag South has reported that no such person was arrested at Visakhapatnam.

(b) and (c) Do not arise.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఈ ప్రశ్న ఎందుకు వేశామంటే—ఒక మిస్సింగ్ స్టూడెంటును అరెస్టు చేశారు. అతనిని మేజిస్ట్రేటు ముందు హాజరు పెట్టకుండా తీసుకువెళ్ళి కాల్చివేశారని పేరెంట్సు కంప్లైంటు చేస్తే మేము ప్రశ్న వేశాము. అతనిని ఎక్కడికో తీసుకువెళ్ళి మొత్తం ఆ మనిషినే లేకుండా చేస్తే అది ఎంక్వైరీ చేయాలిగదా? అతనిని తీసుకువెళ్ళి కాల్చివేశారని అయిపు లేకుండా చేశారని పేరెంట్సు కంప్లైంటు చేస్తే మేము యీ ప్రశ్న వేశాము. దానిని గురించి కనీసం ఇంపార్షల్ జుడిషియల్ ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—ఎంక్వైరీ అవసరము లేదు. అట్లాంటి కుర్రవాడు ఉండడంగాని అరెస్టు చేయడంగాని జరిగియుండలేదని మాకు రిపోర్టు వచ్చింది.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అతని పేరెంట్సు మాకు లెటరు వ్రాశారు అరెస్టు చేశామని చెప్పకుండా పోలీసులు తీసుకువెళ్ళి మేజిస్ట్రేటు ఎదుట హాజరు పెట్టకుండా తీసుకువెళ్ళి అక్కడ ఎక్కడో కాల్చిచంపి ఉంటారని భయంగా ఉందని చెప్పారు. కాని మంత్రిగారు, అరెస్టు చేయలేదని చెబుతున్నారు. దీనికి ఇంపార్షల్ జుడిషియల్ ఎంక్వయిరీ వేయడానికి ప్రభుత్వం సిద్ధపడుతుందా? ప్రభుత్వ ఉద్యోగులు పోలీసు డిపార్టుమెంటు ప్రభుత్వాన్నికూడ మోసము చేసియిట్లా ప్రాణాలు తీస్తుంటే కనీసం యిట్లాంటి చర్యలుఅరికట్టడానికి జ్యుడిషియల్ ఎంక్వైరీకి ప్రభుత్వం సిద్ధంఅవుతుందా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:— పేరు ఏరియాను కూడా ఎట్లా చెప్తారు. ఏదైనా వుంటే రిపోర్టు ఇస్తే ఎగ్జామిన్ చేయిస్తాము.

శ్రీ సి. వి. కె. రావు:— రమణ ఎలియాస్ చిట్టిబాబు బి ఎస్సి క్లాస్ చదువుతున్న స్టూడెంటు అనబడు వున్నాడా? ఆ పేరుగల వాడు ఉన్నాడా? ఉన్నా ఎవరినైనా చేశారా? రమణ ఎలియాస్ చిట్టిబాబు అనే స్టూడెంటు వాడిని అరెస్టు చేయలేదు అన్నారు. ఆ ప్రశ్న ఇచ్చిన తర్వాత రమణ ఎలియాస్ చిట్టిబాబు అనే ... విద్యార్థి అలాగ ఉన్నాడా, లేదా అనేది తెలుసుకొన్నారా?

మిస్టర్ స్పీకర్:— రమణ ఎలియాస్ చిట్టిబాబు అనే కుర్రవాడిని అరెస్టు చేయలేదు అని చెప్పారు.

Sri C. V. K. Rao: — This Government has killed that boy. I am levelling a charge, Sir.

Mr. Speaker:— You ask for the information.

శ్రీ సి. వి. కె. రావు:— రమణ ఎలియాస్ చిట్టిబాబు అనే టువంటి విద్యార్థిని అరెస్టు చేశారా, లేదా అని అడిగాను. అరెస్టు చేయలేదు అన్నారు. రమణ ఎలియాస్ చిట్టిబాబు బి ఎస్సి స్టూడెంటు అనబడు అలాగ విశాఖపట్నంలో ఉన్నాడా లేదో తెలుసుకొన్నారా?

Mr Speaker :-The Minister said that student was not arrested. Please give full particulars.

శ్రీ సి. వి. కె. రావు:— ఆ విద్యార్థి బాయ్ పేరు ఇచ్చాను. ఆ విద్యార్థిని ఇచ్చాను ... అరెస్టు చేశారా లేదా అంటే మంత్రిగారు అరెస్టు చేయలేదని అన్నారు. అరెస్టు చేశారు, ... నా అనుమానం. అలాగ రమణ ఎలియాస్ చిట్టిబాబు అనేటువంటి బి ఎస్సి కుర్రవాడు అలాగ ఉన్నాడా, లేదో పోలీసువారు తెలియజేశారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:— రమణ ఎలియాస్ చిట్టిబాబు అనే పేరు గల కుర్రవాడిని విశాఖపట్నంలో అరెస్టు చేయలేదని ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. వారు అడిగిన ప్రశ్నలో ఆ పేరుగల కుర్రవాడు విశాఖపట్నంలో ఉన్నాడా అని అడగలేదు. అటువంటివాడున్నాడో, లేదో, ఆ ఇన్‌ఫర్మేషను తెప్పిస్తాను If the member so desire I shall get the information.

Sri C. V. K. Rao:— Let him not try to escape to give the answer.

Mr. Speaker : It is said that a student belonging to Srikakulam district was arrested. He may be a student of Srikakulam or Kurnool. What you have said in the question was that he was arrested at Visakhapatnam.

శ్రీ సి. వి. కె. రావు : — నేను ఫలానా కుర్రవాడిని అరెస్ట్‌చేశారా లేదా అన్నప్పుడు అటువంటి కుర్రవాడు ఉన్నాడో లేదో తెలుసుకోవాలి కదా,

పార్ట్మెంట్ అండని అరెస్టుచేశారు. ... తెల్ప్లున్నారు. ... షూర్ చేశాని చెబుతున్నాను దీనిపైన ... ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ వి. శ్రీకృష్ణ :—మంత్రిగారు మేము ఇచ్చిన ప్రశ్న చదివారు ... ప్రశ్న ఇలా ఉంది "Whether Sri Ramana alias Chittibabu a student of B.Sc. Class belonging to Srikakulam district was arrested at Visakhapatnam on 18-2-72". Student of B.Sc Class belonging to Srikakulam district... అని ప్రశ్న వచ్చినప్పుడు—అటువంటి మనిషి విశాఖపట్నంలో ఉన్నాడా లేదా పోలీసు డిపార్టుమెంట్ ఎంక్వయిరీ చేసిందా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—రమణ ఎలియాస్ చిట్టిబాబు అనే ... వాడిని విశాఖపట్నంలో అరెస్టుచేశారా, లేదా అంటే—అటువంటి ... ఏమీ లేదు. అరెస్టు చేయటం అనేది లేదు.

Sri V. Srikrishna :—That is not the point Sir. We have given that he is a student. In the question itself it indicates that he is a B.Sc. class student.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—రమణ ఎలియాస్ చిట్టిబాబు అనేవాడు అరెస్టుఅయి ఉంటే అతడు స్టూడెంట్ ... కాదా, ... ఏదైనా ... మనిషిని అరెస్టు చేయలేదు కాబట్టి ఆ మనిషిని గురించి ... లేదు.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, ఇప్పుడు విజిలెన్స్ డిపార్టుమెంటు—అక్రమ గా నిలవచేసి, యితర ప్రాంతాలకు తీసుకుపోయే బియ్యం తరువాత కిరోసిన్ ముట్టలయిన వాటిని పట్టుకుని చర్యలు తీసుకుంటున్నది. ఈ సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటు చాలా ముఖ్యమైన డిపార్టుమెంటు. ప్రజల జీవితావసర ఆహార పదార్థాలు ప్రజలకు అందుబాటులో వుండేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఈ హోర్డింగ్, స్మగ్లింగ్, బ్లాక్ మార్కెటింగ్, ఎక్స్ప్లాయిటింగ్ యిటువంటి అక్రమాలు జరుగుతున్నవి. వాటిని అరికట్టడానికి ప్రభుత్వం చేసిన శాసనాలు సరిగా అమలులో వుంచవలసిన బాధ్యత కూడ ప్రభుత్వంపై వున్నది. ఈ విషయములో ప్రభుత్వం చాలా భాగం ఫెయిల్ అయింది. ప్రజలను యివాళ దిక్కు దివాణం లేకుండా చేసినది. ఈ విజిలెన్స్ సెల్ చాలా ప్రముఖమైన పాత్ర వహిస్తుందని నేను భావిస్తున్నాను. అయితే, యీ డిపార్టుమెంటును సరిగా స్ట్రెంతెన్ చేయడం లేదు. మంత్రి గారికి గాని, ప్రభుత్వానికి గాని యిష్టం లేకపోతే యీ విజిలెన్స్ డిపార్టుమెంటును రద్దు చేయవచ్చును. ఇంటర్ స్టేట్ స్మగ్లింగ్ను అరికట్టడానికి, ఆ యాక్టును కూడా, దాని ప్రొవిజన్స్ను కూడ పూర్తిగా ఉల్లంఘిస్తున్నారు అని విజిలెన్స్ డిపార్టుమెంటు చెబుతున్నది కాబట్టి యీ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. రెండు విషయాలు, ప్రత్యేకంగా, వారి దృష్టికి తీసుకువచ్చాను. నెల్లూరు, కొవ్వూరులలో రీసెంట్‌గా జరిగిన అంశాలు అవి. వాటిపై ఎటువంటి చర్య తీసుకున్నది. హోర్డింగ్, స్మగ్లింగ్, బ్లాక్ మార్కెటింగ్ విషయాలలోను సప్లయ్ విషయంలోను, శాసనాలు అమలు జరపడానికి, డిపార్టుమెంటును స్ట్రెంతెన్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో వివరించవలసినదిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి (శ్రీ సి. సుబ్బారాయుడు):—అధ్యక్షా, కొవ్వూరుకు సంబంధించినంతవరకు—180 క్వింటాల్స్ పాడి సీజ్ చేయడం జరిగింది. క్రిమినల్ కేసు కూడా పెట్టడం జరిగింది—సెక్షన్ 6-ఎ-ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్టు క్రింద చర్య తీసుకోబడింది. నెల్లూరుకు సంబంధించినంతవరకు—1,664 క్వింటాల్స్ పాడి, 702 క్వింటాల్స్ బియ్యం, 27 క్వింటాల్స్ బ్రోకెన్ రైస్ సీజ్ చేసి క్రిమినల్ కేసు మార్చి 21 వ తేదీన

రిజిష్టర్ చేయడం జరిగింది. ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు ఇంకా, కిరోసిను సంబంధించి, యిది హైదరాబాదు సిటీకి సంబంధించిన జాపతు. 359 లీటర్స్ కిరోసిన్ సీజ్ చేసి దానిపైన కేసు రిజిస్టర్ చేసి చర్య తీసుకోవడం జరుగుతున్నది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా కంట్రోలు ఆర్డర్సు సక్రమంగా అమలు జరపడానికి స్మగ్లింగ్ కంట్రోల్ చేయడానికి చాలినంత ఇంటెలిజెన్సు సెల్ సిబ్బంది లేదు. సిబ్బందిని పెంచడానికి ప్రభుత్వం ఆలోచనలో వుంది. త్వరలోనే చేయబోతున్నాం.

## PAPERS LAID ON THE TABLE

### Amendments to the Andhra Pradesh Irrigation (Levy and Betterment Contribution and Advance betterment Contribution) Rules, 1955

Sri A. Bhagavantha Rao (on Behalf of The Chief Minister):—I beg to lay on the table a copy of each of the amendments issued to the Andhra Pradesh Irrigation Levy of Betterment Contribution and Advance Betterment Contribution Rules, 1956 in G.O.Ms. No. 871, Revenue, dated 7.9.71 and G.Os. Ms. No. 874, Revenue dated 7.9.71 and published at pages 1-2 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette Extra-ordinary dated 10-9-71 as required under section 18 (2) of the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution and Advance Betterment Contribution) Act, 1955.

Mr. Speaker:—Papers laid.

### Twenty Ninth Annual Report of Messrs. The Hyderabad Chemicals and Fertilisers Ltd., for 1970-71

Sri A. Bhagavantha Rao:—On Behalf of the Industries Minister I beg to lay on the Table under section 619 (A) (3) of the Companies Act, 1956, a copy of the Twenty Ninth Annual Report of Messrs. The Hyderabad Chemicals and Fertilisers Ltd. for the year 1970-71.

Mr. Speaker:—Papers laid.

### Amendments to the Andhra Pradesh Minor Forest Produce (Regulation of trade in Abnus Leaves) Rules, 1970

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—అధ్యక్షా, 1971 సం. ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా అటవీ ఫలసాయము (వ్యాపారక్రమబద్ధీకరణ) చట్టమునందలి 19 (3) సెక్షను ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించి, 1970 సం. ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా అటవీ ఫలసాయము (అబ్నస్ ఆకుల వ్యాపారపు క్రమబద్ధీకరణ) నియమావళి జారీచేయబడిన సవరణల ప్రతులను మేజాపై పెడుతున్నాను.

Mr. Speaker:—Papers laid.

The Andhra Pradesh Rectified Spirit Rules, 1971.

The Minister for Excise (Sri P. Mahendranath):— Sir, I beg to re-lay on the Table copies of the Andhra Pradesh Rectified Spitrit Rules, 1971 issued under the Andhra Pradesh Excise Act, 1968 which

have been published in the Rules Supplement to Part II Extraordinary of the Andhra Pradesh Gazette No. 21, dated 30-10-71 as required under section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968 together with the statement specifying the reasons for giving retrospective effect to these Rules from 1-3-70 as required under section 72 (8) of the said Act.

Mr. Speaker :—Papers laid.

The Andhra Pradesh Arrack Manufactory Rules, 1971.

Sri P. Mahendranath ;—Sri, I beg to re-lay on the Table a

copy of the Andhra Pradesh Arrack Manufactory Rules, 1971 issued in G.O Ms. No 741, Revenue dated 31-7-71 and published at pages 1-21 of the Rules Supplement to part II Extraordinary of the Andhra Pradesh Gazette issue No. 15 dated 11-8 1971 as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act.

Mr. Speaker : - Papers laid.

AMENDMENT TO RULE 160 (b) OF THE ANDHRA PRADESH AGRICULTURAL PRODUCE AND LIVESTOCK MARKET RULES, 1969

The Minister for Marketing (Sri D. Muniswamy) :—Sir I beg to lay on the Table a copy of the notification issued in G.O. Ms.No. 1728, F. & A. dated 23-11-71 relating to the amendmet issued to Rule 160 (b) of the Andhra Pradesh Agricultural Produce and Livestock Markets Rules. 1969 and published in the Andhra Pradesh Gazette dated 23-11-71 relating to the amendment issued to Rule 157 (b) of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Rules, 1969 and published in the Andhra Pradesh Gazette dated 2-12-1971 as required under sub-section (5) of section 33 of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966.

Mr. Speaker :—Papers laid.

Eighteenth Report of the Committee on Estimates regarding Rural Electrification.

Nineteenth Report of the Committee on Estimates re:Integrated Milk Project.

Sixth Report of the Committee on Subordinate Legislation.

Secretary, Legislature :—Under Clause 6 of the Direction of the Hon'ble Speaker I am to state that the Reports of the following Committees were submitted to the Hon'ble Speaker on the dates mentioned against them before the dissolution of the Fourth Legislative Assembly.

| | | |
|---|---|---|
| Estimates Committee-18th Report on Rural Electrification. | .. | 26-2-1972. |
| -do- 19th Report on Integrated Milk Project | .. | 21-2-1972. |
| Subordinate Legislation-6th Report Committee. | .. | 31-1-1972. |

Hon'ble Speaker has ordered for the printing and publishing and circulation under Rule 246 and accordingly they have been printed. Under Clause 6 of the said Direction, I lay the said Reports on the Table of the House.

Mr. Speaker :—Papers laid.

## POINT OF INFORMATION

*re* Collecting correct price on fertilizer bags according to their actual weight.

శ్రీ వంకా సత్యనారాయణ :– అధ్యక్షా. రైతులకు ఫర్టిలైజర్సు యిచ్చేటప్పుడు బస్తాలో ఎంత అమోనియా సల్ఫేటు వుంటే ఆ బరువుకే రైతునుంచి ధర తీసుకుంటామనే విషయంలో మంత్రిగారు ఎస్యూరెన్సు యిచ్చారు. ఆమేరకు ఒక మెమొరాండం టేబిల్ మీద పెట్టారు. కానీ జి. ఓ యివ్వాలని మేము కోరుతున్నాము. గవర్నమెంటు ఆర్డరుకూ, మెమొరాండముకూ ఎక్జిక్యూషనులో డిఫరెన్సు ఉన్నది. ఆర్డరు అయితే రైతాంగం డిమాండు చేసి ఆ మేరకు న్యాయము చేకూర్చుకోడానికి వీలవుతుంది. మెమొరాండం అంటే రైతులకు రైట్సు ఏర్పడవు. రైతులు గవర్నమెంటు ఆర్డరును కోట్ చేసి ఆ సొసైటీ ప్రెసిడెంటునుగానీ, డి. ఎ. ఒ. ను గానీ డిమాండు చేసే రైటును కోల్పోతారు. ఈ మెమొరాండంవల్ల రైతులకు ప్రభుత్వం చేయదలచుకున్న సహకారం అందకుండా పోయే ప్రమాదం ఉన్నది. ఇందులోని మూడవ పేరాలో వున్న భాష బాగానే ఉంది. దానినే జి. ఒ. గా యిష్యూ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరత్నం :— సత్యనారాయణగారికి అన్నీ డౌట్సుగానే కనబడుతున్నాయి. పబ్లిక్‌గా వున్నదానిని— జి. ఒ. వున్నది, సెంట్రల్ గవర్నమెంటు పంపించింది, యిక్కడ రాష్ట్ర గవర్నమెంటు కూడా పంపించింది. అన్నిటికీ కలిపి అదే విధంగా వర్తిస్తుందని యీసభా ముఖంగా కూడా నేను మనవి చేశాను. ఈవేళ మెమొరాండముగా వున్నది, అనుమానంగా వున్నది అనుకోడానికి ఆస్కారం లేదు. కలెక్టర్సుకు ఖచ్చితంగా అమలు జరపవలసిందని యిచ్చాము. అన్ని బస్తాలకూ తరుగనేది వుండకూడదు, ఒకవేళ వుంటే స్టాండర్డయిజు చేసి యివ్వాలి, లేకపోతే ఎంత వెయిట్ వుంటే అంతకే ధర తీసుకోవాలని కూడా కలెక్టర్సుకు పంపించినది వున్నది. కాబట్టి డౌట్సు వుండ

వచ్చిన అవసరం లేదు రైతులకు న్యాయం కలుగుతుంది. రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కూడా వున్నది కానీ వేరే ఉద్దేశం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు:—అడిగినది ఒకటి వారు చెప్పినది ఒకటి జి. ఓ. వల్ల యాక్షనబుల్ రైటు ఏర్పడుతుంది జి. ఓ. అయితే రైతులు ఎవరి మీగా ఆధారపడనక్కరలేకుండా రక్షణ చేసుకోడానికి అవకాశం ఉంటుంది మెమొరాండం అయితే లీగల్ వాల్యూ ఉండదు, కాబట్టి జి. ఓ. యిస్తారా లేదా అని అడిగాము. జి. ఓ. యిస్తామని వారు ఎస్యూరెన్సు యివ్వాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్:—జి. ఓ. కూ, మెమొరాండమునకూ వున్న వ్యత్యాసం ఏమిటి. ..

Sri Ch Parasurama Naidu: There is every difference A memorandum is not a legal document It is only an instruction where as G.O. is part of the statute and is enforceable. A Memorandum is merely an executive instruction which cannot be enforced in a court of law. That is the distinction. The Hon'ble Minister may note.

శ్రీ వి సత్యనారాయణ:—జి. ఓ. యిస్తానని వారు రెండు సార్లు కమిట్ అయ్యారు. మెమొరాండం ఇవ్వడం ద్వారా రైతాంగం జి. ఓ. ను ఆధారం చేసుకొని సరకు మేరకు డబ్బు యిచ్చి న్యాయం సాధించుకోవడమనేది కోల్పోతారు. మెమొరాండం అంటే కేవలం యిన్‌స్ట్రక్షన్స్ టు ది లోయర్ ఆఫీసర్స్ అవుతుంది. అంతకుతప్ప రైతులకు రైటు ఎట్లా ఏర్పడుతుంది? ఏర్పడదు. వ్యవసాయమంత్రిగారు ప్రామిస్ చేసిన ప్రకారం మెమొరాండములో వున్నదానిని జి. ఓ. గా ఇచ్చినప్పుడే రైతులకు న్యాయం కలుగుతుంది. అట్లా యిస్తానని కూడా వారు చెప్పారు కాబట్టి దానిని జి. ఓ. స్వరూపంలో యిప్పించాలని కోరుతున్నాను

శ్రీ కె. వెంకటరత్నం:—ఆ డిఫరెన్సు ఏమిటో లీగల్‌గా కూడా కనుక్కొని ఏదైనా వుంటే చూస్తాము

శ్రీ వి. సత్యనారాయణ:—వ్యత్యాసం వుంటే జి. ఓ. ఇష్యూ చేస్తారనే దానిని మేము ఎస్యూరెన్సుగా తీసుకోవచ్చునా కదా!

Mr Speaker:-I will also look into it. Tomorrow we shall examine it.

శ్రీ కె. వెంకటరత్నం:— నేను యిప్పుడే వ్రాసి పంపిస్తాను-దానికి దీనికి వ్యత్యాసం ఏమిటి, ఫార్మ్సులో ఏది వుంటుంది ఏది వుండదు అనే విషయాలపైన డిటెయిల్సు పంపించమని చెబుతాము. అది రేపటి లోపున వస్తుందని చెప్పలేను - లీగల్ డిపార్టుమెంటుకు పంపిస్తాము.

## NON-OFFICIAL BUSINESS RESOLUTIONS

### *re*: Appointing an Advisory Committee with the Legislators at the district and State levels to suggest immediate steps for the distribution of banjar lands.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: -- అధ్యక్షా, శ్రీకృష్ణగారు తీసుకువచ్చిన తీర్మానాన్ని నేను సపోర్టు చేస్తున్నాను. బంజరు భూములలో అనేక రకాలున్నాయి- పోరంబోకులు, గైరానులు, ఖారిజ్ ఖాతా, చెరువు క్రింద భూములు, అడవులలో చెట్లూచేమా లేని ప్రాంతాలు. అటువంటి వాటిని పేదవారికి ఇవ్వాలని గాంధి సెంటినరీ లోపల పంపిణీ చేయాలని తాలూకాలలో ఎసైన్ మెంటు కమిటీలను వేసారు. ఆ తాలూకా శాసనసభ్యుని కూడా అందులో సభ్యునిగా వేసారు. నేను కూడా అటువంటి కమిటీలో ఉన్నాను. ఆ కమిటీలు వట్టి బోగస్ అంటున్నాను. తహసిల్దారు, సమితి ప్రెశిడెంటు, ఆర్. డి.ఓ. స్థానిక శాసన సభ్యుడు అందులో ఉంటారు. వారు భూములను ఎసైన్ చేయాలి. తహశిల్దారు ఆఫీసులో కమిటీ కూర్చుంటారు. తహశిల్దారు రికార్డు తీసుకువచ్చి చూపించాలి. ఇంతమంది హరిజనులు బాక్ వర్డ్ వాళ్ళకు ఇచ్చామని రిపోర్టు ఇవ్వాలి. ఏదో ఇచ్చామని చెప్పడమే కాని ఆ భూమి ఎటువంటిదో చూచి పట్టాలు ఇవ్వాలనే సంగతి ఎప్పుడు చెప్పినా వినడంలేదు. ఈ కమిటీలు చేసిన పని ఏమీ లేదు. ప్రభుత్వాన్ని అడుగుతూనే ఉండేవారం తాలూకా వైజ్ రిపోర్టులు ఇవ్వాలని అడిగేవారం. ప్రభుత్వం భూములు పంచామని చెబుతున్నారు కదా. ఆ రిపోర్టులను మా ముందు పెట్టండి. ఇదంతా వట్టి లిప్ సింపతీ-పేదవాని కళ్ళనీళ్లు తుడవడం మాదిరి ఉంది. చెరువుల క్రింద భూములున్నాయి మా ఎల్లారెడ్డి తాలూకాలో పోచారం క్రింద భూములున్నాయి. వాటిని పంపిణీ చేయాలని ఆర్డరు వచ్చింది. దానికి రూ. 300 500 అని ప్రైస్ పెట్టారు. పేదవారు అంత డబ్బు ఇచ్చుకోగలరా అని ఆలోచించినట్లు లేదు. వారి వద్ద డబ్బు ఎక్కడ వుంది ? భూములన్నీ పెద్ద భూస్వాముల వద్ద ఉన్నాయి. ఈ భూములు ఆ భూములని రిస్ట్రిక్షన్స్ పెట్టకుండా చెరువు క్రింద భూములను కూడా పేదలకు పట్టాలివ్వాలని కోరుతున్నాను. అడవి భూములున్నాయి నా ఏరియాలో మంత గ్రామం ఉంది ఆ గ్రామంలో 50 ఎకరాల భూమి ఉంది. ఎక్కడా చెట్లూచేమ లేదు. బావులున్నాయి. ఆ భూములను పేదలకు ఇస్తే ఎంతో సంతోషంగా పంటలు పండిస్తారని మనవి చేస్తున్నాను. మనం భూములను పంచుతున్నామని పేపర్ స్టేట్ మెంట్స్ చేస్తున్నాము. అసలు లోనికి వచ్చేసరికి ఒక్క అంగుళం భూమికూడా ఇచ్చినట్లు లేదు. ఎక్కడైనా ఇచ్చినప్పటికి అది సేద్యం చేసేట్లు లేదు 25 సంవత్సరాలు గడిచిన తరువాతనైనా పేదవారు బాగుపడాలని ప్రభుత్వం భావించినట్లయితే వానికి కావలసిన ఎడ్లు ఇవ్వండి, సేద్యానికి కావలసిన ఎరువులు, మంచి విత్తనాలు ఇవ్వండి. చైనాలో తీసుకోండి-ఎవరికి డబ్బు యివ్వకపోయినా కడుపునిండా అన్నం, ఉండడానికి షెల్టర్, కట్టడానికి బట్ట ఇస్తున్నారు. మీరు డబ్బు యివ్వకపోయినా భూమి యిచ్చి, ఎడ్లు ఇచ్చి, విత్తనాలు, ఎరువులు ఇచ్చి గట్టిగా పనిచేయించండి. వారు కడుపునిండా తింటారు. మిగిలితే ప్రభుత్వం తీసుకోవచ్చును. హరిజనులకు

ఇంకొక గ్రామాల విషయం వుంది అధ్యక్షా, హరిజనులనే శబ్దమే ఐ డోన్ట్ వాంట్ టు హియర్ హియరాఫ్టర్. దానిని తీసివేసి షెడ్యూల్డ్ కులం అంటేనే బాగుంటుంది. వారు హరిజనులయితే మిగతా వారు రాక్షసజనులా? హరిజనులని పెట్టాలని మహాత్మా గాంధీకి ఎందుకు తోచిందో? హరిజనులనే మాట తీసివేసి షెడ్యూల్డ్ కాస్ట్ అంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. సాధారణంగా వీరికి హౌసు సైట్సు ఇచ్చేటప్పుడు ఊరబయట యిస్తున్నారు. స్వతంత్రం వచ్చి 25 సంవత్సరాలు అయినప్పటికీ హరిజనులను బాగుచేస్తున్నామని పెద్ద ఉపన్యాసములు చేసినప్పటికీ ఇంకా ఊరి బయటనే ఉంచుతున్నారు. కొన్ని సీట్సు ఇచ్చినంతమాత్రాన బాగుపడరు. పొలిటికల్ సీట్సు రిజర్వేషను తీసివేస్తేనేగాని ఈనాడు హరిజనులు వారి కాళ్ళపైన నిలబడడం నేర్చుకోరు. మా కాళ్ళపైన నిలబడతాం, మాకు బలం ఉందని తెలుసుకుంటారు, దానితో తేలిపోతుంది. సీట్సు రిజర్వేషను ఇచ్చి వారి అండదండలు పెట్టుకోవాలని చూస్తున్నారు. ఏ సమస్యలు వచ్చినా షెడ్యూల్డ్ కాస్ట్స్ నోరు తెరిచి మాట్లాడే అవకాశం లేకుండాపోయింది. స్వతంత్రం వచ్చిన 25 సంవత్సరాల తరువాత ఈనాడు కూడా ప్రభుత్వం వారిని అవతల ఉండాలంటున్నారు. నిజంగా జాతి మత భేదాలు పోవాలంటే అందరు కూడా కలిసిమెలిసి ఉండాలి. నాలుగు ఇళ్ళ వారివి నాలుగు ఇళ్ళు వీరివి ఇవ్వండి. బావులుకూడా మాలవారికి వేరే బావి మాదిగవారికి వేరే బావి, వేరేవారికి వేరే బావి ఇంకా ఈ విధముగా జరుగుతుంటే ఎట్లా బాగుచేస్తారు? ఇంతకంటె హీనంగా ఏమి ఉన్నది? డాక్టర్ అంబేడ్కర్‌గారు కాన్‌స్టిట్యూషనులో 10 సంవత్సరాలు రిజర్వేషను ఉండాలి, తరువాత తీసివేయాలన్నారు. 10 సంవత్సరాలు కాదు 25 సంవత్సరాలు అయిపోయింది. ఇంకా పొలిటికల్ రిజర్వేషను తీసివేయడం లేదు. ఇంకొక కతను చెబుతున్నారు షెడ్యూల్ కాస్ట్స్ కాంగ్రెసుకు చాలా అండగా ఉంటూ రన్నారు. షెడ్యూల్డ్ కాస్ట్సువారిని మొన్నటి ఎలక్షన్సులో ఎంత మంచిగా చూసినారో చెప్పాలనుకుంటాను షెడ్యూల్డ్ కాస్ట్స్ అంటే వారు మనుష్యులు అనుకోవడంలేదు. మన్నుతో సమానంగా చెల్లతో సమానంగా అనుకుంటున్నారు. నీకు యిన్ని పైసాలు కల్లు రాస్తాం అది తీసుకుని వోటు వెయ్యమన్నారు. ఈనాడు అన్ని జాతులకంటె ఈ జాతిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు ప్రతివారు కూడా ఇన్‌క్లూడింగ్ ది గవర్నమెంట్ దే ఆర్ ఎక్స్‌ప్లాయిటింగ్ దెం. షెడ్యూల్డ్ కాస్ట్స్, బ్యాక్‌వార్డ్ క్లాసెస్, మైనారిటీస్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. భూములు లేనివారికి, దుక్కి దున్నేవారికి భూమి యివ్వాలి. ఒక సూచన చేస్తున్నాను. ఇక్కడ అపోజిషను మెంబర్సునుంచిగాని కాంగ్రెసు మెంబర్సును గాని కొంతమంది కమిటీ వేయాలి. ఆ కమిటీ ద్వారా ఎక్కడెక్కడ అసైనమెంటు చేయాలి, ప్రతి ఏరియాలో ఎంత భూమి ఉంది ఎన్ని ఎకరాల భూమి ఉంది, తరి ఎంత కుష్కి ఎంత ఎన్ని ఎకరాలు గవర్నమెంటు

చేతిలో ఉంది, ఎన్ని ఎకరాలు భూస్వాముల చేతిలో ఉంది, అవన్నీ ఏ విధముగా తీసుకోవాలి అనేది నిర్ణయించడాని కమిటీ వేసినట్లయితే కమిటీ ద్వారా పంపిణీ అవుతుంది వారికి బ్రతికాలంటే నిజంగా భూము యిచ్చినంత మాత్రాన చాలదు, అప్పు యివ్వాలి అప్పుల కోసం బ్యాంకుల చట్టూ తిరగడాని వానికి చదువు రాదు, శాస్త్రం రాదు కనుక చదువుకున్న వారిని వెంటబెట్టుకుని తిరిగితే యిద్దరికి బస్సు ఖర్చుతో 500 రూపాయలు యిచ్చిన దానిలో 300 రూపాయల వరకు ఖర్చయి 200 రూపాయలు మిగులుతాయి దానితో ఎద్దు ఏమి కొంటాడు? భూమి ఏమి సాగు చేస్తాడు? అందుచేత వారికి యిచ్చే భూము మంచి భూములు యివ్వాలి కావలసిన పనిముట్లు యివ్వాలి లోన్సు యిచ్చినా వితౌట్ యింటరెస్టుయివ్వాలి బీదవారు బ్రతకాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంటే యింటరెస్టు లేకుండా లోను యివ్వాలి బీద వారికి సహాయం చేస్తానంటున్నది ప్రభుత్వం కాని ఏమి జరుగుతున్నది? ఉస్మానియా యూనివర్సిటీ దగ్గర సీతాఫల్ మండి అంటారు అక్కడ భూమి ఉంది అధ్యక్షా ఆ భూమి 33 ఎకరాలు సర్వే నంబరు 15 జమిస్తాపూర్ అంటారు ఆ భూమిని కాంగ్రెసు నాయకులు ఎం ఎల్ ఎ వారంతా వి రాజగారు ఉన్నప్పటినుంచి లేబరు మినిస్టరు అంజయ్యగారు ఆయన కొంచం భూమి తీసుకున్నారు ఎక్స ఎం ఎల్ ఎ కె ఎస్ నారాయణగారు కొంచెం భూమి......

Mr. Speaker :—You should not make allegations against persons

Smt J Eswari Bai :—These are not allegations These are all facts As the Chair observed I do not want to take the names. పోయిన సంవత్సరం తిమ్మారెడ్డిగారు రివెన్యూ సెక్రటరి కృష్ణస్వామిగారిని పిలిచారు లాండ్ అక్విజషన్ కలెక్టరును పిలిచారు నన్ను కూడా పిలిచారు ఎందుకంటె రెండు మూడు సంవత్సరాలు పాంగర్ ట్రైయిక్ శత్రుచేసియటు దగ్గర చేసి ప్రొసెసను తీసుకుని వెళ్లడం జరిగింది తిమ్మారెడ్డిగారు స్పీకరు రూములో పిలిపించిన తరువాత ఏమి చేస్తాం ఈ భూమిని ఎట్లా పంచాలి ఈ 300 మంది పట్టరు లేక చెట్ల క్రింద పక్షుల మాదిరి ఉన్నారు కనుక ఒక్కొక్కరికి 100 గజాలు యివ్వాలని డెసిషను తీసుకున్నాం తరువాత కలెక్టర్సు ఆర్డర్సు వేశారు తహసీల్దారుకు పంపించారు ఆ నాడు అక్కడ నేను కూడా ఉన్నాను తహసీల్దారు నుంచి యినస్పెక్టర్సు వారందరూ కూడా వచ్చి 100 గజాల చొప్పున అందరికి పంచి పెట్టారు తరువాత మరునాడు రాళ్లు పాతారు అక్కడ నుంచి నాది ప్రెసిడెంట్ ఎం ఎల్ ఎ మీరు పేర్లు చెప్పవద్దన్నారు కనుక చెప్పను, కాని ఆయన గూండాలను తీసుకునివచ్చి రాళ్లు పీకించి యిస్తే కాంగ్రెసువారు యివ్వాలి గాని అపోజిషను ఎవరు యివ్వడానికి అని పీకిపారేశారు అచ్యుతరెడ్డిగారు రివిన్యూ మినిస్టరైన తరువాత ఆయన దగ్గరకుపోయి స్టే తీసుకున్నారు. ఇస్తే

చేతిలో ఉంది, ఎన్ని ఎకరాలు భూస్వాముల చేతిలో ఉంది, అవన్నీ ఏ విధముగా తీసుకోవాలి అనేది నిర్ణయించడానికి కమిటీ వేసినట్లయితే కమిటీ ద్వారా పంపిణీ అవుతుంది వారికి బ్రతకాలంటే నిజంగా భూములు యిచ్చినంత మాత్రాన చాలదు, అప్పులు యివ్వాలి. అప్పుల కోసం బ్యాంకుల చట్టూ తిరగడానికి వానికి చదువు రాదు, శాస్త్రం రాదు కనుక చదువుకున్న వారిని వెంటబెట్టుకుని తిరిగితే యిద్దరికి బస్సు ఖర్చుతో 500 రూపాయలు యిచ్చిన దానిలో 300 రూపాయల వరకు ఖర్చయి 200 రూపాయలు మిగులుతాయి దానితో ఎద్దు ఏమి కొంటాడు? భూమి ఏమి సాగు చేస్తాడు? అందుచేత వారికి యిచ్చే భూములు మంచి భూములు యివ్వాలి. కావలసిన పనిముట్లు యివ్వాలి. లోన్సు యిచ్చినా విదౌట్ యింటరెస్టుయివ్వాలి బీదవారు బ్రతకాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంటే యింటరెస్టు లేకుండా లోను యివ్వాలి బీదవారికి సహాయం చేస్తానంటున్నది ప్రభుత్వం కాని ఏమి జరుగుతున్నది? ఉస్మానియా యూనివర్సిటీ దగ్గర సీతాఫల్ మండి అంటారు అక్కడ భూమి ఉంది అధ్యక్షా ఆ భూమి 33 ఎకరాలు సర్వే నంబరు 15 రమిస్తాపూర్ అంటారు ఆ భూమిని కాంగ్రెసు నాయకులు ఎం. ఎల్. ఎ వారంతా వి. బి. రాజుగారు ఉన్నప్పటినుంచి లేబరు మినిస్టరు అంజయ్యగారు ఆయన కొంచం భూమి తీసుకున్నారు. ఎక్స్ ఎం. ఎల్. ఎ. కె. ఎస్. నారాయణగారు కొంచెం భూమి......

Mr. Speaker :—You should not make allegations against persons . .

Smt. J. Eswari Bai :—These are not allegations. These are all facts. As the Chair observed I do not want to take the names. పోయిన సంవత్సరం తిమ్మారెడ్డిగారు రివెన్యూ సెక్రటరీ కృష్ణస్వామిగారిని పిలిచారు లాండ్ అక్విజిషన్ కలెక్టరును పిలిచారు. నన్ను కూడా పిలిచారు. ఎందుకంటె రెండు మూడు సంవత్సరాలు హంగర్ స్ట్రయిక్ శరణుయిటు దగ్గర చేసి ప్రొసెషను తీసుకుని వెళ్లడం జరిగింది తిమ్మారెడ్డిగారు స్పీకరు రూములో పిలిపించిన తరువాత ఏమి చేస్తాం. ఈ భూమిని ఎట్లా పంచాలి. ఈ 300 మంది పెట్టరు లేక చెట్ల క్రింద పశుల మాదిరి ఉన్నారు. కనుక ఒక్కొక్కరికి 100 గజాలు యివ్వాలని డెసిషను తీసుకున్నాం తరువాత కలెక్టర్సు ఆర్డర్సు వేశారు. తహసీల్దారుకు పంపించారు ఆ నాడు అక్కడ నేను కూడా ఉన్నాను తహసీల్దారు నుంచి యినస్పెక్టర్సు వారంతా కూడా వచ్చి 100 గజాల చొప్పున అందరికి పంచి పెట్టారు తరువాత మరునాడు రాళ్లు పాతారు. అక్కడ నుంచి నాన్ ది ప్రెసిడెంట్ ఎం. ఎల్. ఎ మీరు పేర్లు చెప్పవద్దన్నారు కనుక చెప్పను, కాని ఆయన గూండాలను తీసుకునివచ్చి రాళ్లు పీకించి యిస్తే కాంగ్రెసువారు యివ్వాలి గాని అపోజిషను ఎవరు యివ్వడానికి అని పీకిపారేశారు. అచ్యుతరెడ్డిగారు రివిన్యూ మినిస్టరైన తరువాత ఆయన దగ్గరకుపోయి స్టే తీసుకున్నారు. ఇస్తే

కాంగ్రెసువారు యివ్వాలి యివ్వడానికి అపోజిషన్ ఎవరు అని గూండాగిరి చేసి రాళ్లు పీకిపారేశారు. రివిన్యూమంత్రిగారు హాస్పిటలులో ఉంటే పోయి స్టే తీసుకున్నారు. చీఫ్ మినిస్టరు దగ్గరకు పోయి స్టే తీసుకున్నారు. నేను అడుగుచున్నాను. స్టే యిచ్చేటప్పుడు కాగితం ఏమీ చూడరా? కాంగ్రెసు వారు తీసుకువచ్చారు కాబట్టి స్టే యివ్వడమేనా? స్టే యిచ్చిన తరువాత వెకేటు చేయడానికి అడిగితే ఎందుకు చేయరు ఆరు మాసాలు అయిపోయింది స్టే వెకేటు చేయలేదు నిన్న నేను నరసింహారావుగారి దగ్గరకు వెళ్లి స్టే వేకేటు చేయాలని అడిగితే వెకేటు చేస్తామని హామీ యిచ్చారు. ఈ విధముగా ఎన్నో దుర్మార్గాలు సిటీలోనే జరుగుతున్నప్పుడు గూండాలను పెట్టుకొని రాళ్లు పీకేస్తున్నప్పుడు పల్లెటూర్లలో ఏమి రక్షణ ఉంటుంది. భూస్వామి ఏమంటాడు? భూమి నీపేరు మీదనే ఉంటుంది కాని నేను అనుభవిస్తాను అంటాడు. ఈ విధముగా పేదలు బాధపడుతున్నారు. పేద ప్రజల మీద కాంగ్రెసు వారికి దయ ప్రేమ ఉన్నట్లయితే పాపం అని మొసలి కన్నీళ్లు కార్చేదానికంటే పాపం అనే మాట విడిచి ఓట్లకోసం భూములు పంచుతున్నామని బోగస్ మాటలు చెప్పి అమాయక ప్రజలను నమ్మించి మీ గురించి భూములు యిస్తున్నాం. లోన్సు యిస్తున్నాం. గరీబీ హటావో అన్నట్లే భూములు యిస్తామని మాట చెప్పారు. నేను మళ్లా మళ్లా చెబుతున్నాను. కమిటీ వేయండి. అపోజిషన్ నుంచి కాంగ్రెసునుంచి కమిటీ వేసి అసైనుమెంటు చేయండి. ఈ పని తహసీల్దారు మీదనో డిప్యూటీ కలెక్టరు మీదనో వదిలి పెట్టకుండా కమిటీ ద్వారా చేయించండి. ఎక్కడెక్కడ పంచారో దాని గురించి రిపోర్టు తెప్పించి మా ముందు పెట్టాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. నానాదాస్ :—అధ్యక్షా, మన రాష్ట్రములో కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడి దాదాపు 25 సం. లు అయినది. అప్పటినుంచికూడ గవర్నమెంటు భూములను భూములులేని పేదలకు పంచి పెడతామని చెబుతున్నారు. 25 సం. ల వరకు పంపకము కాలేదు అంటే ఈ భూమి పంపిణీ విధానములో ఏదో లోపమయినా వుండాలి. లేకపోతే గవర్నమెంటు అభిప్రాయము నిశ్చయముగా లేదని అనుకోవాలి. 1960 లో సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు బంజరుభూముల పంపకానికి తహశీల్దార్లను, రెవెన్యూ ఇనస్పెక్టర్లను, గుమాస్తాలను స్పెషల్‌గావేసి ఆ భూములను పంచిపెట్టాలని ఆదేశాలు యిచ్చారు. ఆ టైములో కొన్నివేల ఎకరాలకు పేదలకు పట్టాలు యిచ్చారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఆ కార్యక్రమాన్ని ఆపుచేయడము జరిగింది. మరల వి. బి రాజుగారు రెవెన్యూ మినిష్టరు అయినపుడు కొంత ప్రోత్సాహము యివ్వడము జరిగింది. ఇట్లా చేస్తూవుంటే ఇది సక్రమముగా జరగదు. భూమి పంపిణీవిధానము సక్రమముగా, త్వరితముగా జరగాలి అంటే కనీసము ౮ సం.లు ఒక హరిజనుడికి రెవెన్యూ పోర్టుఫోలియో అప్పగించాలని

కోరుతున్నాను. అదే కాకుండా రెవెన్యూ డిపార్టుమెంటులో వున్న సెటప్ కలెక్టరునుంచి విలేజి ఆఫీసరు లెవెలువరకు రాడికల్ ఛేంజెస్ తీసుకువచ్చి మార్చవలసి వుంటుంది. అట్లా మార్చడానికి వీలులేనపుడు ఈ భూమి పంపిణీ విధానానికి అనుగుణముగా వుండేటట్లు వారి యాటిట్యూడ్‌ని మార్చుకోవాలని ఇన్‌స్ట్రక్షన్సు యివ్వాలి. కమిటెడ్ సోషలిస్టు, కమిటెడ్ గవర్నమెంటు అనే పదాన్ని అర్ధము చేసుకొని దానికి అనుగుణముగా చేయాలని చెప్పాలి. పేదవారికి బంజరుభూములు యివ్వాలని చాలమంది సలహాలు యిస్తున్నారు. అది నాకు యిష్టములేదు. భూమిలేని పేదవారికి బంజరుభూములు యిస్తే ఏమి చేసుకొంటాడు ? సారవంతమైన భూములు యివ్వాలి. గ్రామాలలోవున్న బంజరు భూములన్నింటిని డెవలప్ చేయాలి. లాండ్ ఇంప్రూవ్‌మెంటు స్కీములనుపెట్టి లాండ్‌ని డెవలప్‌చేసి తద్వారా వచ్చే అవైలబుల్ లాండును పంచాలి కాని ఎందుకు పనికిరాని అడవిప్రదేశాలను, రాళ్ళభూములను యిచ్చి పేదవారికి పట్టాలు యిచ్చాము అని చెబితే ప్రభుత్వము ప్రచారముకోసము చెప్పుకోవచ్చును. కాని దానివల్ల ఫలితములేదు. లాండ్ ఇంప్రూవ్‌మెంటు స్కీమును అమలు జరిపేదానికి మనదేశములో వున్న ఏబుల్‌బాడీడ్ అన్ ఎంప్లాయిడ్‌ని రూరల్ ఏరియాస్‌లో లాండ్ ఆర్మీగా తయారుచేసి వారికి ఈ పని అప్పగించాలి. గ్రామానికి ఒక యూనిట్ వుండాలి. ఫిర్కాకు ఒక యూనిట్ వుండాలి. డిస్ట్రిక్ట్‌కి ఒక యూనిట్ వుండాలి. స్టేటుకు ఒక యూనిట్ వుండాలి. దేశములోవున్న దారిద్ర్యాన్ని పోగొట్టడానికి తీవ్రముగా పనిచేయాలని ప్రెసిడెంటుగారు మన పార్లమెంటులో చెప్పివున్నారు. లాండ్ ఆర్మీకి భూమిని డెవలప్ చేసేదానికి భూమిని అప్పగించాలి. ప్రభుత్వానికి డబ్బు ఎక్కడనుంచి వస్తుందని అనవచ్చును. డెఫినిట్ ఫైనాన్సింగ్ ద్వారా లాండ్ డెవలప్‌మెంటు స్కీములను టేకఅప్ చేయవచ్చును భూమిని డెవలప్ చేస్తే సంవత్సరములోపల ప్రొడక్షను వస్తుంది. కాబట్టి ఇన్‌ఫ్లేషను బాధ తప్పించుకోడానికి వీలు అవుతుంది. డెఫినిట్ ఫైనాన్సింగ్ ద్వారా లాండ్ డెవలప్‌మెంటు స్కీములను డెవలప్ చేసి ఆ డెవలప్ చేసిన భూములను భూములు లేని పేదవారికి యివ్వాలని మనవి చేస్తున్నాను. ప్రాజెక్టుల క్రింద వున్న భూముల గురించి మనవి చేయాలి. 20 సం.ల క్రితము నాగార్జునసాగర్ ప్రాజక్టును ప్రారంభించారు. నాగార్జునసాగర్ ప్రాజక్టు క్రింద వున్న నెల్లూరు, గుంటూరు జిల్లాల్లోని భూములకు పట్టాలు యివ్వడానికి వీలులేదని బాన్ పెట్టారు. కాలువలకు ఉత్తరోత్తరా భూమి అవసరము వస్తుంది అని 20 సం.ల నుంచి కూడ ఆ భూమి ఎవరికి ఉపయోగపడకుండా బాన్ పెట్టారు ఇది సక్రమమైన పద్ధతి కాదు. 5 పెర్సంటో, 10 పెర్సంటో కాలువలకు ప్రత్యేకించి ఈ స్కీములు ఇన్వెస్టిగేట్ చేయండి. అది పోను మిగతా భూమిని పేదలకు పంచి

పెట్టాలని మనవి చేస్తున్నాను ఒక్క మొక్కకూడా లేని ఫారెస్టు భూములున్నవి. ఫారెస్టు డిపార్టుమెంటు వుండాలి. ఆఫీసర్లకు జీతాలు యివ్వాలి కాబట్టి ఫారెస్టులను ఎక్కువ చేయాలని చెబుతున్నట్లు కనిపిస్తోంది. ఆ భూముల్లో చెట్లు పెంచి, దేశానికి లాభదాయకముగా పనిచేయాలనే పద్ధతి కనిపించడము లేదు. చెట్లు లేని ఫారెస్టు భూములను పేదవారికి యిస్తే లాండ్ హంగర్ తీరుతుంది. దేవస్థానము భూములు పైన ఉపయము చర్చ జరిగింది దేవుడు పేరుమీద వందల ఎకరాలు పెద్ద పెద్ద భూస్వాములు తమ అధీనములో పెట్టుకొని పేదలకు చిక్కకుండా చేస్తున్నారు. గవర్నమెంటుకు ఎక్కువ ఆదాయము రావాలి కాబట్టి ఆ భూములను వేలము పాట వేసి కౌలుకు ఇస్తున్నట్లు చెప్పారు కాని ఎక్కువ ఆదాయాన్ని భూస్వాములు రానివ్వరు. ఎకరానికి బస్తా, 2 బస్తాలు, 3 బస్తాలకంటే ఎక్కువ యివ్వక దేవుని సొమ్ము అంతా భూస్వాములు తినివేయడము జరుగుతోంది. దేవస్థానము భూములను ప్రభుత్వమే స్వాధీనము చేసుకొని భూములు లేని పేద వారితో కోఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా కల్టివేట్ చేయించాలని, దీనిద్వారా ఈ లాండ్ హంగర్ పోతుందని మనవి చేస్తున్నాను. మాటలు చెప్పి చేతలు చేయకుండా విడిచిపెడితే ఈ లాండు హంగర్ పోదు దీనిని తీర్చడానికి నేను చెప్పిన కార్యక్రమాన్ని అమలు జరపాలని మనవి చేస్తూ ఈ అవకాశము యిచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలుపుకొంటూ విరమిస్తున్నాను.

శ్రీ యమ్. నాగిరెడ్డి:— అధ్యక్షా! బంజరు భూములకు పట్టాలు యివ్వడమనేది ఎప్పుడూ ప్రతి సంవత్సరము ఎన్ని మంత్రివర్గాలు మారినప్పటికి వస్తూనే వుంది. 1955 లో కర్నూలులో నేను శాసన సభ్యుడుగా వున్న రోజులలో బంజరు భూములన్నీ పంపకము చేయాలని ఏకగ్రీవముగా శాసన సభలో తీర్మానము పాస్ అయినది. 1955 నుంచి ఇన్ని సంవత్సరములు అయినా ఇప్పటికి అదే పరిస్థితిలో మనము వుంటున్నాము. భూస్వాముల క్రింద వున్నవి, పేదవారికి పట్టాలు యివ్వడానికి వున్న భూములు 10 లక్షల ఎకరాలు వరకు వున్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నవి. క్రేష్ ప్రోగ్రామ్ అంటూ గత సంవత్సరము ఆందోళన జరిగిన తరువాత, పట్టాలు యివ్వాలని అంటున్నప్పటికి ఆచరణలో పెర్మనెంటు పట్టాలు ఇంతవరకు ఇవ్వనేలేదు ఏక్‌సాల్ పట్టాలు యిచ్చారు. ఏక్‌సాల్ పట్టాలు అంటే ఇదివరకు ఆక్రమణదారులుగా వుండి సాగుచేసుకొంటున్న వారికిచ్చే బి ఫారమ్స్ కి దానికి ఏమీ తేడా లేదని చెప్పాలి. అందుచేత వీటికి పర్మనెంట్ పట్టాలు ఇచ్చినప్పుడు అప్పులు తెచ్చుకోవటానికి, భూమిని అభివృద్ధి చేసుకొనటానికి వీలుంటుంది కాని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పట్టాలు ఇవ్వడం అక్రమమని మనవి జేస్తున్నాను. ఈ బంజర్లలో అనేక రకాలు వున్నాయి. శిస్తు కట్టిన బంజర్లు, శిస్తు కట్టని బంజర్లు, పోరంబోకులు, డొంక పోరంబోకులు, వాగు పోరంబోకులు,

కుంట పోరంబోకులు అని అనేక రకాలైనవి వున్నాయి. శిస్తు కట్టిన బంజర్లు ఎసెస్‌డ్ వేస్టు ల్యాండ్స్ ఆక్షేపణ లేనప్పుడు తహశీల్దారు డైరెక్టుగా పట్టా ఇవ్వటానికి అవకాశం వున్నప్పుడు ఎందుకలా చేయకూడదు? అలాగే అన్ఎసెస్‌డు వేస్టు ల్యాండ్స్ — శిస్తు కట్టని బంజర్లను - ఎసెస్‌డ్ వేస్టు ల్యాండ్స్ — శిస్తు కట్టిన బంజర్లుగా మార్చాలి. అప్పుడు కాని పట్టాలుగా ఇవ్వటానికి వీలు లేదు. ఈ ప్రొసీజర్ ప్రకారం, ముక్కాబులతో ప్రారంభమై రెవెన్యూ ఇన్స్పెక్టరు, తహశీల్దారు, డెప్యూటీ కలెక్టరు, కలెక్టరు లెవల్ వరకు వెళ్ళాలి. మధ్యలో కొర్రి వేస్తే క్రిందకు రావాలి. పోరంబోకులు సాగుచేసుకొంటున్నప్పుడు ప్రభుత్వానికి ఆక్షేపణ లేదని అన్నప్పటికి పట్టాలు ఇవ్వడం జరగలేదు? ఆక్షేపణ లేనివాటిని సాగుకు ఇవ్వటానికి ప్రభుత్వం అంగీకరించినప్పుడు కన్వర్షన్ తహశీల్దారు చేసే అధికారం వుంటే తొందరగా అవుతుంది.

ఇక, ప్రాజెక్టు క్రింద భూమి అనే పేరుతో పట్టాలు ఇవ్వటానికి నిషేధము పెట్టారు. నెల్లూరు జిల్లాలో, ఒంగోలు జిల్లాలో కాలువల ఎలైన్‌మెంటు కాలేదు ఏమూ ఆపామన్నారు. ఏ ఆక్షేపణా లేని గుంటూరు జిల్లాలో వుండే భూములను ఇంకా నిషేధంలో పెట్టటం సక్రమము కాదు. ఆ నిషేధము రద్దుచేస్తే కాని అవి పట్టాలు కావు మిగిలినచోట్ల టెంపొరరీ పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వమునకు వున్న ఆక్షేపణ ఏమిటి? కండిషనల్ పట్టాలు ఇవ్వవచ్చు కదా. రేపు ప్రభుత్వ పర్పస్ కోసం ఎక్వైర్ చేయవలసివస్తే నష్టపరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకొంటామనే కండిషను మీదనైనా ఇవ్వవచ్చుకదా. బంజర్లలో ఎన్నో సంవత్సరాల నుండి ఇండ్లు కట్టుకొని కాపురం చేస్తుంటే ఒక ప్రక్క పంచాయితీలకు ఇంటి పన్ను కట్టాలి. మరో ప్రక్క ప్రభుత్వానికి ల్యాండ్ రెవెన్యూ కట్టాలి. ఒక ప్రక్క పేదలకు ఇండ్ల స్థలాలు ప్రభుత్వం కొని ఇవ్వాలనుకొంటున్న సమయంలో బంజర్లలో కట్టుకొన్న ఇండ్లకు కబేళాలు ఇచ్చేబదులు ఇటు పంచాయితీలు ఇంటి పన్ను, అటు ప్రభుత్వము ల్యాండ్ రెవెన్యూ వసూలు చేయడం సరైనది కాదు. వాటికి కబేళాలు ఇవ్వాలి. కోఆపరేటివ్ టెనెంట్స్ సొసైటి అని ఎప్పుడో బ్రిటిష్‌వారి హయాంలో పెట్టారు. ఈనాడు అనేక మార్పులు వస్తున్నాయి. సాగర్ ప్రాజెక్టు వచ్చినచోట నీరుపెట్టి పండిస్తున్నారు. మొత్తము లమ్‌సమ్‌గా 300 ఎకరాలకు, 400 ఎకరాలకు శిస్తు వసూలు చేస్తుంటే వేసినవాడు, వేయనివాడు అందరూ కట్టవలసివస్తున్నది. ఇండివిడ్యువల్ పట్టాలు ఇచ్చి సంస్కృతను గుర్తించినప్పుడే అభివృద్ధి అవుతుంది కనుక కోఆపరేటివ్ టెనెంట్స్ సొసైటీలను విడగొట్టి ఇండివిడ్యువల్ పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను. భూసంస్కరణాల విషయంలో చట్ట ప్రకారం, రూల్సు ప్రకారం రెండున్నర ఎకరాల మాగాణి, అయిదు ఎకరాల కంటే సెంటు భూమి కూడా ఎక్కువ వుండకూడదన్నా అనేకమంది భూస్వాముల క్రింద వందల, వేల ఎకరాలు వున్నాయి. వారిని ఎవిక్టు చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వారికి

తొత్తులుగా వుండేవారి పేరుల్లో బి ఫారమ్ మార్పించడానికి ప్రయత్నం చేస్తున్న దుస్సాహసమును ఎదుర్కొనుట చేయడం మాత్రం జరగలేదు గుంటూరు జిల్లాలోని ఉప్పలపాడు గ్రామములో కొన్ని పందలమంది అరెస్టు అయి జైళ్లకు వెళ్ళినా భూస్వామ్యమును వెళ్ళగొట్టటం జరగలేదు ఫారెస్టు భూములకు సంబంధించి వందలాది సత్యాగ్రహం చేసి జైళ్ళకు వెడితే కొన్ని ఫారెస్టులను విడగొట్టారు ఇంకాకొన్ని విడగొట్టటానికి ఎందుకు సందేహిస్తున్నారో అర్థం కావడంలేదు పలనాడు తాలూకాలోచూస్తే సిరిగిరికోట దగ్గర చిక్కకుంట, తుమ్మరిగోడుచోట్ల చెట్లులేవు జిల్లేడిచెట్లు తప్ప మరేవిలేవు ఫారెస్టులో సాగుకు లాయకు అయిన భూములను విడగొట్టి సాగుదార్లకు పంపిణీచేసి నీటివసతి సౌకర్యాలు కల్గించడంలేదో తెలియడంలేదు ఉత్తర్వులు జారిఅయినప్పటికీ కూడా సక్రమంగా పంపిణీకాలేదు వినుకొండతాలూకాలో 1700 ఎకరాలు పంపిణీ కాలేదు ఆలాగే మిగిలినతాలూకాలోకూడా పంపిణీకాలేదు పలనాడు తాలూకాలో, దాచెపల్లి తాలూకాలో 400 ఎకరాలు విడగొట్టి అక్కడ స్థానికులుగా వున్న పేదలకు ఇవ్వకుండా 12 మైళ్ళ దూరంలో వున్నవారికి కేటాయించడము జరిగింది వారు సాగుచేయరు వారినుండి భూస్వాములు కాజేయటానికే అలా చేశారు సాగుకు లాయకుఅయిన ఫారెస్టు బంజర్లను వెంటనే విడదీసి స్థానికంగా వుండే పేదలకు ఇవ్వాలని కోరుతున్నాను సర్పంచ్, ఎగ్రికల్చరు మెంబరుతో గ్రామలెవెల్‌లో హరిజనకమిటీ అన్నారు తాలూకా లెవెల్‌లో తహసిల్దారు, బి డి వో. అన్నారు జిల్లా లెవెల్‌లో ఇంకెవరో అన్నారు కాని అవేవీ పనిచేయడంలేదు వాటిని ప్రభుత్వం వెంటనే రికాన్‌స్టిట్యూటు చేయాలి జిల్లాలెవెలులో రాష్ట్ర లెవెలులో శాసనసభ్యులతో గ్రామ్ ప్రోగ్రాంక్రింద కమిటీలను రికాన్‌స్టిట్యూటుచేయాలి, ఈతీర్మానాన్ని అంగీకరించడానికి మంత్రిగారికి ఆక్షేపంవుండదని భావిస్తూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ పి సన్యాసిరావు: —అధ్యక్షా, ఈబంజర్లసమస్యను ప్రభుత్వం ఎలా ఆలోచిస్తున్నదో వారికే అర్థంకావాలి గ్రామాలలో నిరుద్యోగసమస్యను పరిష్కరించటానికి బంజర్ల పంపకం జరగాలి వ్యవసాయ కూలీలకు, పేద ప్రజానీకానికి ప్రభుత్వం పనులుచూపకపోయినా బంజర్లుఇస్తే వారు బ్రతకటానికి అవకాశంవుంటుంది సంవత్సరాల తరబడిగా ప్రభుత్వం బంజర్లను పేదలకు ఇస్తాము, పేదలకు ఇస్తాము అనిచెప్పడమేకాని ఆచరణలో ఎక్కడా ఇచ్చినట్టులేదు ప్రజలే ఆక్రమించుకొని సాగుచేసుకోవడం అక్కడక్కడా జరుగుతున్నది విశాఖపట్టణం తాలూకాలో ప్రభుత్వం బంజర్లు ఇస్తామని వాగ్దానముచేసికూడా ఇవ్వనందువలన ప్రజలే వాటిని ఆక్రమించుకొని 15, 20 సంవత్సరాలనుండి సాగుచేసుకొంటున్నారు. ప్రభుత్వానికి శిస్తు కడుతున్నారు కాని వాటికి పట్టాలు ఇవ్వాలని అనేకసార్లు ఇక్కడ చెప్పడం జరిగింది కాని ప్రభుత్వం

పట్టించుకోవడంలేదు. వారికి ఇప్పటికైనా పట్టాలు ఇవ్వాలనికోరుతున్నాను. ఇప్పుడు ఆ ప్రభుత్వము ఏమిఅంటున్నదంటే పట్టాలు యిచ్చినట్లయితే స్టీలుప్లాంటు కొరకు భూమి ఎక్వైయిరుచేసేటప్పుడు తిరిగి రైతాంగానికి నష్టపరిహారము యివ్వవలసివుంటుంది గాబట్టి ఎంత కాలముదున్నుకుంటే అంతకాలం దున్నుకోవచ్చుని చెప్పేసూక్తులు ఎవరికి వుపయోగపడతాయి ? ఇది ప్రజల ప్రభుత్వము అంటున్నారు. సామాన్య ప్రజలహక్కులను గ్యారంటీచేస్తామని ప్రభుత్వముఅంటున్నది మరి రెండవప్రక్కన 15 సంవత్సరాలుగా సాగుచేసు కుంటున్న రైతులకు యివాళరేపు పట్టాలుయిస్తామని చెప్పి ఈరోజు స్టీటుప్లాంటు పేరుచెప్పి పట్టాలు యివ్వమని చెబితే పెట్టుబడిదారులు భూస్వాములు ఏరకంగా అయితే డబ్బు చెక్కపెట్టుకుంటారో అదేపద్ధతిలో మనప్రభుత్వము లెక్కపెట్టుకునే పరిస్థితిలోవుంది. 15 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్నవారు, ఎంతపెట్టుబడి పెడితే ఈనాడు ఆభూమి ఫలసహాయానికి వచ్చినదనే విషయాన్ని ప్రభుత్వము గమనములోకి తీసుకోకపోతే న్యాయముఎక్కడవుంది ? ఏదో సోషలిజం అని ప్రజలకు యివాళచెప్పినా రేపుచెప్పినానమ్మరు. అందుచేత ఈబిల్లుప్రకారముగా బంజర్లు సాగుచేసేవారికి వెంటనే పట్టాలుయివ్వాలి, అలాగే నిరుద్యోగులుగా వుంటున్న పేదప్రజానీకానికి డా పట్టాలుయిచ్చేటట్లుచూడాలి. పోతే బంజరు కమిటీ అనివుంది మూడునెలలకు ఒకసారి సమావేశముఅవుతుంది. మేము ఒకతీర్మానముపాసుచేశాము. ఆతీర్మానమును అమలుచేయడానికి సరైనమిషినరీ లేకపోవడమువలన, రెండుసంవత్సరమునుండి అది అమలుచేయబడలేదు. కొత్తవారికిగాక పాతవారు ఎవరైతే బంజర్లు సాగుచేసుకొంటున్నారో వారికి పట్టాలు యివ్వాలని పాసుచేసినప్పటికి యింతవరకు అమలుజరపలేనిప్రభుత్వ యంత్రాగంవుందంటే ఏమిచేయాలి ? అందుకని ప్రభుత్వము యిప్పటికైనా బంజర్లు సాగుచేసేవారికి పట్టాలుయివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ఈ బంజరు భూముల సమస్య మీద గౌరవ సభ్యులు వ్యక్తీకరించిన అభిప్రాయాలతో మంత్రిగారు ఏకీభవిస్తారని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే అందులో భేదాభిప్రాయాలు లేవు. మొత్తము మీద చాలా భూమి వుంది. ఆ భూమిని పేదవారికి యివ్వడానికి పాలసీ రీత్యా ప్రభుత్వానికి ఆమోదయోగ్యమే, మరి ఎందుచేత పేదలకు యివ్వడము లేదో ఆలోచించాలి. ఏది ఏమైనప్పటికి ఒక ఫేజ్డ్ ప్రోగ్రాం ప్రకారము 6 నెలల్లో గాని లేక సంవత్సరములో గాని సాగుకు లాయకి అయిన మొత్తము భూములను పేదలకు పట్టాలు చేయాలి. అటువంటి స్కీమును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము వార్ ఫుటింగ్ మీద పని చేస్తే తప్ప యీ సమస్య పరిష్కారము కాదని చెబుతున్నాను. ముఖ్యంగా చాలా అక్రమాలు వున్నవి. గుంటూరులో తూర్పు గోదావరిలో లంకల సమస్యతే గాదు, సముద్రపు ఒడ్డున వున్న గ్రామాల

సమస్యలే గాదు ప్రభుత్వము తేలిగ్గా పరిష్కారము చేసే సమస్యలు వున్నవి. ఇంతకు పూర్వ రెండవ ప్రపంచ యుద్ధ కాలములో గ్రో మోర్ ఫుడ్ కాంపేన్ క్రింద వ్యవసాయేతరులు, అబ్సెంటెడ్ ల్యాండ్ లార్డ్స్ అనే రకాల సొసైటీస్ పెట్టి కొంత పెట్టుబడి పెట్టి ఆ భూములను ఆ సొసైటీల పేర వారి చేతుల్లో పెట్టుకొన్నారు. వాటిని రద్దు చేయడాని ప్రభుత్వము ఎందుకు వెనుకాడుతున్నదో అర్థముకావడము లేదు. ఉదాహరణకు పశ్చిమ గోదావరి జిల్లాలో 12 వేల ఎకరాల బంజరు భూమి వుంది. గోపరగుట్టలపాడు ప్రాంతములో 12 వేల ఎకరాల భూమి వుంది. అందులో సుక్షేత్రమైన భూమి రెండు వేల ఎకరాలు వుంది. సర్కార్స్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ పేరుతో వ్యవసాయేతరులు ఆ భూమిని సబ్ లీజుకు యిస్తూ వుంటారు. వారికేమో లీజుకు యిచ్చారు. ఆ లీజ్ రద్దు చేయాలని అనేక సంవత్సరాలుగా ల్యాండ్ లెస్ పూర్ ఆందోళన చేస్తున్నప్పటికి రద్దు చేయకుండా, పైగా అదే సొసైటీకి [illegible] వున్న యింకొక 800 ఎకరాల భూమిని మరల వారికి లీజుకు యిస్తే, వారేమో సబ్ లీజుకు యిచ్చి రైతులను విపరీతంగా దోచుకుంటున్నారు. ప్రభుత్వ దృష్టికి మంత్రుల దృష్టికి, అనేకసార్లు కమ్యూనిస్టు సభ్యులు కాంగ్రెస్ సభ్యులు తీసుకవచ్చినప్పటికి ఈ గోపరగుట్టలపాడు ఏరియాను గాని—సర్కార్స్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌ను గాని—లీజెస్ పేరుతో వున్నటువంటి యితర సొసైటీలనుగాని కేవలము కొంతమంది వ్యక్తులు సొసైటీస్‌ను ఫార్మ్ చేసి ఆ బంజరు భూములను యితరులకు కౌలుకు యిచ్చి అట్లా ప్రభుత్వ భూములను తమ స్వార్థానికి వుపయోగించుకుంటున్నప్పటికి గాని వాటిని రద్దు చేయడానికి మరి కొత్త లీజెస్ యివ్వకుండా వుండేదానికి చుట్టూ వున్న పేద ప్రజలకు పంచడానికి ఏమి చర్యలు తీసుకోబడడము లేదు. రాష్ట్రములో అన్ని జిల్లాలలోను వేల ఎకరాల భూమి లీజ్ పేరుతో సొసైటీ పేరుతో వ్యవసాయేతరుల చేతిలో వుంది. అటువంటి భూముల విషయము ప్రభుత్వము అవసరమైతే వెంటనే కేబినెట్ కూర్చుని ఒక నిర్ణయము తీసుకొని వెంటనే రద్దు చేస్తేతప్ప పేద ప్రజల పంపకానికి దొరకదు. ఈ సొసైటీస్ క్రింద సాగుకు లాయకి అయిన భూమి వుంది. భూస్వాములు యింతవరకే చాలా అనుభవించారు, లక్షల రూపాయలు సంపాదించుకున్నారు. ఇక ప్రభుత్వ భూముల మీద సంపాదించుకోడానికి హక్కు లేదు. పేద ప్రజలకు బంజరు భూములు యివ్వాలని ప్రభుత్వ పాలసీ అయినప్పుడు వ్యక్తుల పేర వున్న సొసైటీస్‌ను రద్దు చేసి పేదవారికి ఆ భూములు యివ్వాలి. కొంతమంది అధికార పార్టీ వారి సపోర్టుతో గ్యాంబ్లింగ్ డిస్పెన్స్‌లాగా—కొన్ని ఆర్గనైజేషన్స్‌ను రిజిస్ట్రేషన్ ఆక్టు క్రింద 50, 60 రూపాయలు కట్టి ప్రోగ్రెసివ్ డెవలప్‌మెంటు యూత్ కిసాన్ ఆర్గనైజేషన్ అని పెద్ద పెద్ద పేర్లు పెట్టి, జాతీయ నాయకుల పేర్లు పెట్టి, యీ భూములను సొసైటీల క్రింద తెచ్చుకొని సబ్ లీజ్‌కు యిచ్చి వేల రూపాయలు సంపాదించుకుంటున్న ఘటనలు పశ్చిమ గోదావరిలో వున్నాయన్న

సంగతి మంత్రిగారికి తెలుసు. అంటె దీనిద్వారా అబ్సెంట్ ల్యాండ్‌లార్డిజమ్ అభివృద్ధి అవుతున్నమాట. కొంతమంది రాజకీయ నాయకులు కానీయండి. ఔట్స్ కానీయండి సొసైటీస్ పెట్టి పేదలకు ఆశ చూపించి దోచుకుంటున్నారు గాబట్టి అటువంటి సొసైటీస్‌ను రద్దు చేసి పేద ప్రజలకు ఆ భూములు యిప్పిస్తే బాగుంటుంది. ఈ మధ్యన ప్రభుత్వము కోఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీస్ పెట్టాలా లేకపోతే ఫీల్డు లేబర్ సొసైటీస్ పెట్టాలా అనే మీమాంసలో వుండి సొసైటీస్‌కు అయితేనే భూములు యిస్తామన్నారు. మళ్లీ ఆ భూములు కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి పోతాయి. మనము యిచ్చే డబ్బు దుర్వినియోగము అవుతుంది. అందుకని వాటిని డివైడ్ చేసి పేదవారికి ఒక్కొక్కరికి రెండున్నర ఎకరాలు యిచ్చి, ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ ద్వారా ఆర్థిక సహాయము చేయడమువల్ల, నీటి సౌకర్యం కల్పించడం వల్ల అధికోత్పత్తి చేయడానికి వీలుంటుంది. ఈ సొసైటీస్ పేర యితర వ్యక్తులు ప్రవేశిస్తే ఆ భూములను ఆక్రమించుకోడానికి ప్రయత్నం చేస్తారు. పోతే అడవి బంజర్లు వున్నవి. మల్లపూడి ఫారెస్ట్ అని పోలవరము తాలూకాలో రెండు వేల ఎకరాల భూమి వుంది. కాని అక్కడ ఫారెస్ట్ లేదు, అది సేద్యానికి లాయకి అయిన భూమి, చెఱువులు వున్నవి, ఆ భూమిని ఫారెస్ట్‌గా వుంచారు, కలెక్టరుగారు డిఫారెస్ట్ చేయమన్నా చేయడము లేదు. ఇలాంటి పరిస్థితులు వున్నప్పుడు ప్రభుత్వమువారు రాష్ట్రము మొత్తము మీద ఎం. ఎల్. ఏ. లతో ఒక కమిటిని వేసి మూడు లేక ఆరు మాసాలలో యీ బంజర్ల సమస్యను పరిష్కారము చేయడానికి ఒక పాలసీని ఇవాల్వ్ చేసి పేద ప్రజలకు పంపకము చేసి వారికి అప్పు సౌకర్యాలు, నీటి సౌకర్యాలు కల్పించి ఆ విధంగా పరిష్కారము చేస్తేనే బాగుంటుందిగాని లేకపోతే యిది ఒక తలనొప్పిగా వుంది. అనేకచోట్ల తగాదాలు, కొట్లాటలు, మర్డర్స్ కూడా జరుగుతున్నాయి. మొన్న ప్రభుత్వముయొక్క భూమిని భూస్వాములు ఆక్రమించినప్పుడు భీమవరము తాలూకాలో, లోసరిగుట్టపాడు ఏరియాలో, బంజరు సమస్యల మీద పనిచేస్తున్నటువంటి వర్మ అనే కార్యకర్తను భూస్వాములు మర్డరు చేయడం జరిగింది. అందుకని వారి చేతిలో నుండి భూమిని లాక్కొని పేదవారికి యివ్వాలి. ఈ బంజర్ల సమస్యను గూర్చి ఒక పాలసీ నిర్ణయము చేసి ఒక కమిటీని వేస్తే తొందరగా పేదవారికి ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకుంటుందని, యీ రెజల్యూషన్‌ను అన్ని పక్షాలవారు ఏకగ్రీవంగా బలపరుస్తున్నారని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ భగవంతరావు:— అధ్యక్షా! గౌరవ సభ్యులు చెప్పిన సలహాలు పరిశీలించడం జరిగింది. ఇక్కడున్న రిజల్యూషను జాగ్రత్తగా పరిశీలించాము. ఇందులో పాజిటివ్ కంటెంట్ లేదు. సబ్జక్టు అంతా డిస్కస్ చేస్తే జాగ్రత్తగా చర్చించవచ్చు అని పెట్టారు కాని డైరక్టివ్‌గా ఉన్న రిజల్యూషను కాదు. డిస్ట్రిక్టు లెవెల్ కమిటీస్, అడ్వయిజరి కమిటీస్ స్టేట్ లెవెల్ కమిటీస్ వేయాలని ఉన్నది.

ఇప్పటి జి. వో. షెడ్యూల్ 1-11-69 ప్రకారం 1-11-69 నుంచి స్పెషల్ క్రాష్ ప్రోగ్రాం ప్రకారం హరిజనులకు భూములు ఇచ్చే విషయంలో పాస్ చేసిన ఉత్తరువు ఉంది. దానినిబట్టి విలేజ్ అడ్వయిజరీ కమిటీస్‌లో నిర్ణయించి, హరిజనులు ఒకరు, హరిజనేతరులు ఒకరు ఇందులో ఉంటారు. యీ కమిటీస్ ఎక్కడ ఉన్న భూములు అసయిన్ చేయడానికి పనికివస్తాయి అనే విషయం ఆలోచించి చేయడానికి ఏర్పాటుచేశారు. యీ కమిటీస్ సూచనలు ఏర్పాటు తాలూకా అడ్వయిజరీ కమిటీలో రివ్యూ చేయవచ్చు. ఇందులో యం. యల్. ఎ.స్. యం. పి.స్ కూడా మెంబర్లుగా ఉంటారు. ఒక జెనరల్ ప్రిన్సిపుల్ ద్వారా అసయిన్‌మెంటు పాలసి రివ్యూ చేయవచ్చు. ఇందులో ఒగాదాలు, ఏమైనా ఉంటె డిస్ట్రిక్టు కలెక్టరుకు రివ్యూ చేసే అధికారం ఉంది. దానిపైన ఇంకా చేయాలంటే రెవిన్యూ బోర్డు మెంబరు 4-5 డిస్ట్రిక్ట్సు రివ్యూచేయవచ్చు. స్టేట్ రివ్యూ కమిటీస్‌లో శాసనసభ్యులుకూడ మెంబర్సు కాబట్టి వారు వారి వారి కార్యక్రమాలు చెప్పడమే కాకుండా అసయిన్‌మెంటు పాలసి కూడ రివ్యూ చేయవచ్చు. 69లో ఉన్న జి. వో. ప్రకారంగా కమిటీస్ కాన్‌స్టిట్యూట్ చేస్తే ఆ కమిటీలు చేయలేని పని యీ రిజల్యూషనులో సూచించిన డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ కమిటీస్ ఏమిచేస్తారనేది సందేహము. అందుచేత ఇప్పుడు యీ స్పెషల్ క్రాష్ ప్రోగ్రాం ప్రకారంగా 12 లక్షలు ఎకరాలు హరిజనులకు భూమిలేనివారికి అసయిన్ చేసేట్లుగా ఉంది.

ఒక గౌరవ సభ్యుడు:— అందులో అమ్ముకున్నవారెంతమందో చెప్పగలరా?

శ్రీ ఎ. భగవంతరావు:— ఇందులో అమ్ముకోవడానికి అసలు వీలులేదు. ఈ కమిటీస్ వేసే ఉద్దేశము రివ్యూ చేయాలి. యీ డిస్ట్రిక్టు లెవెల్ కమిటీస్ తాలూకా లెవెల్ కమిటీస్ కంటె అదనంగా ఏమీచేయవు. స్టేట్ లెవెల్ కమిటి ఉన్నది కాబట్టి స్టేట్ లెవెల్ అసయిన్‌మెంటుకు ఒక కమిటి ఉండాలని ఉద్దేశం రిజల్యూషనులో ఉంది. చాలామంది అనేక విషయాలపైన మాట్లాడారు. ఇందులో ఫారెస్టు లాండు వేకెంటుగా ఉంది. ఆ లాండు డిస్-ఫారెస్టు చేసి హరిజనులకు భూమిలేని పేదలకు ఇవ్వాలనే విషయం ఒకటి. లీజెస్ ఉన్నవి అవి అబాలిష్ చేసి అవి హరిజనులకు ఇవ్వాలనేది ఒకటి. ప్రాజెక్టు ఎఫెక్టెడ్ లాండ్ కొంత త్వరగా అసయిన్‌మెంటు చేయాలనేది ఒకటి అన్నారు. ఏక్ సాలు పట్టాలు విషయంలో వారు ఆ భూమిని వ్యవసాయం చేసుకోవడానికి ఆర్థికవనరులు క్రెడిట్ ఫెసిలిటీస్ మొదలయిన అవకాశాలు కల్పించాలని సూచించారు. జాయింట్ ఫార్మింగ్ సొసైటీస్ సరిగా పనిచేయడం లేదన్నారు. ఫారెస్టు లాండును డిస్-ఫారెస్టు చేసి కొంతమందికి అప్పుడే ఇచ్చాము. ఇంకా మిగిలితే ఇస్తారు. మన రాష్ట్రములో ఫారెస్టు లాండు ఇంత తప్పకుండా ఉండాలనేది ఒకటి ఉంది. కాబట్టి ఫారెస్టు గ్రోత్ కాని భూమిని డిస్-ఫారెస్టు చేసి పేదలకు ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశం. ఇదే తిరిగి మళ్ళీ చెబుతున్నాను. The entire policy of the Government will be reviewed by the time we

come to the next session ఇంతకంటె అదనంగా ఏమీ లేదు. I entirely agree with the hon. Members in one aspect. వారికి దున్నుకొనడానికి పనికిరానిది రాళ్లు రప్పలు ఉన్న భూమి పంచినందువలన ఉపయోగం లేదు, నేను ఒప్పుకొంటాను. వారు ఆ భూమి వలన బ్రతకడానికి వీలుగా ఉండాలి. వాటర్ ఫెసిలిటీస్ క్రెడిట్ ఫెసిలిటీస్ మొదలయినవన్నీ ఇందులో సమన్వయం చేయాలి. యీ విషయాలన్నీ మనం అసయిన్‌మెంటు విషయంలో రివ్యూ చేసి ఏ విధమయిన పథకం వేసే యీ రాష్ట్రంలో ఉన్న పనికిరాని భూమి ఉపయోగపడుతుందో చూసి వాటిని అధిగమించాలి. లాండ్ లెస్ పూర్ విషయంలో ఆ కమిటీస్ చేస్తున్న కార్యక్రమాలు ఎంతవరకు చేశారు వారు ఎంతవరకూ చేయలేదు వారి కష్టాలు ఏమిటి అనేవి ఖ్యూరోక్రెటిక్ మెథడ్ తో రివ్యూ చేయలేవు కాబట్టి డిస్ట్రిక్టు లెవెల్ కమిటీస్ వేసే అవసరం లేదని మనవిచేస్తూ అపోజ్ చేస్తున్నాను.

శ్రీ ఏ. శ్రీకృష్ణ:— అధ్యక్షా! మన ఆర్థిక మంత్రిగారు తమ పార్టీ అధికారంలోకి వచ్చి 25 ఏళ్లు రాజ్యాన్ని ఏలిన తరువాత ఈ తీర్మానము వచ్చిందని మొదట గుర్తుపెట్టుకోవాలి. ఉగాదులకు కొన్ని వాగ్దానాలు చేశారు కొంతమంది మంత్రులు. అలాగే జనవరి పండుగలకు కొన్ని వాగ్దానాలు చేశారు క్రాష్ ప్రోగ్రాములు పెట్టారు. జీ వో. ల తరువాత జి ఓ లు ఇస్యూ చేస్తూ వచ్చారు. 25 సంవత్సరాలుఅయిన తరువాత ఇప్పుడు రెవ్యూ చేస్తామని వాగ్దానం చేస్తున్నారు. ఈమధ్య అసైన్‌మెంటు కమిటీలని తాలూకా స్థాయిలోను, గ్రామ స్థాయిలోను ఏర్పాటుచేశారు అవి ఏమీచేయలేదు. ఏ ఊళ్ళో సాగుకులాయకమైనటువంటి భూమి ఎంత ఉంది, ఎసైన్‌మెంటుకు అనుకూలమైనది ఎంత ఉంది, ఎట్లా ఎసైన్ చేయాలి అని చెప్పి రికమెండేషను ఏమైనా ఆ కమిటీ నుంచి తెచ్చుకోగలిగారా? తెచ్చుకోవాలనేటటువంటి ఆలోచన అయినా ప్రభుత్వానికి కలిగిందా? ఆ కమిటీలు రిపోర్ట్సు ఇస్తే పై వాళ్ళు ఏమైనా లెక్కచేశారా? తాలూకా తహశీల్‌దారు గ్రామ కరణాన్ని మీ ఊళ్ళో ఉన్నటువంటి ఇళ్ల స్థలాలు, పోరంబోకులలో ఇళ్లు వేసుకున్న వారందరిని సర్వే చేసి స్కెచ్ పంపించమని అంటే వేసవికాలంలో మోకాళ్ళ లోతు నీళ్ళు ఉన్నాయి, కొలవడానికి వీలులేదని రిపోర్టు వ్రాసే నోరు మెదపకుండా కూర్చున్నటువంటి కమిటీలు మీకు ఏమి చేస్తాయి? 1885 లో బ్రిటిష్‌వాళ్ళ హయాములో జిల్లా కలెక్టరు ఎసైన్ చేయడానికి అనుకూలమైన భూమి అని రికమండ్ చేసినదానిని 1885 నుంచి ఇప్పటివరకు అసైన్‌మెంటు కాలేదని అంటే గ్రామ కమిటీలు, తాలూకా కమిటీలు ఏమిచేస్తున్నాయి జిల్లా అధికారులు ఏమి చేస్తున్నారు? ఇప్పటివరకు బంజరు భూముల పంపిణీలో ఇంత ఆలస్యము జరిగి 25 సంవత్సరాలు అయిన తరువాత రెవ్యూ చేసుకుంటే ఈవేళ వచ్చి మీకు దీని అవసరమేమిటి, అక్కరలేదనే మాట చెప్పడం చాలా సాహసం. తమరు చేయని పనికి అంగీకరించకుండా ఇట్లా చెప్పడము మంచిది కాదు. మొట్టమొదట నేను

తీర్మానంలో ఏ కారణాలు చెప్పానో ఆ కారణాలను కూడా మెన్షన్ చేశారు. చెట్టు చేమ లేకుండా అడవులు అని చెప్పి గవర్నమెంటు లెక్కలలో నమోదు అయినటువంటిది సుమారు 10 లక్షల ఎకరాలు ఉంది. నిన్నో మొన్నో నిద్ర లేచారు. పెద్ద సత్యాగ్రహాలు చేసి అరెస్టులు అయిన తరువాత మేము పంచుతాము అన్నారు. 1,20,000 ఎకరాలు ఫారెస్టునుంచి విడగొట్టమని సిఫార్సులు చేసారు. అయినాకూడా ఇప్పటివరకు పంపిణీ జరగలేదు. ఎందుకు ఇంత ఆలస్యం అయింది? ఎందుకు త్వరగా పూర్తి కావడంలేదు, 10 లక్షల ఎకరాలలో 1,25,000 ఎకరాలు విడగొట్టారు. కొన్ని వేలమంది అరెస్టులు అయిన తరువాత గుర్తించారు. గుర్తించిన తరువాత కేసులు పోలేదు. కాని భూమి మాత్రం ఇంతవరకు పంపిణీ జరగలేదు. ప్రాజక్టుల క్రింద నిషేధింపబడినటువంటి భూములు సుమారు 10 లక్షల ఎకరాలు ఉంటుంది. నిషేధాలు తొలగించడానికి ప్రభుత్వానికి అటంకం ఏమి వచ్చింది? ఫారెస్టులో కెనాల్సు అన్నీ కావలసి వచ్చినప్పుడు ఇతరత్రా ప్రభుత్వ అవసరాలకు ఇబ్బంది పడినప్పుడు ఒకసారి ఎసైన్‌మెంటుకు పెర్మినెంటు పట్టాలు ఇచ్చినట్లయితే కాంపెన్‌సేషన్ ఇవ్వవలసిన ఇబ్బంది వస్తుందని టెంపరెరి పట్టాలు ఇస్తామని చెప్పారు. కొంతకాలం బాన్ చేశారు. తరువాత టెంపరరీ పట్టాలు అన్నారు. ప్రాజక్టులు అన్నీ పూర్తి అయినాయి. కాలువలు అన్నికూడా త్రవ్వడం పూర్తి అయినాయి, అన్నీ అయిన తరువాతకూడా బాన్ తీసేయకుండా అట్లాగే ఉంచారు. అటువంటిది అన్ని ప్రాంతాలలోను సుమారు 10 లక్షల ఎకరాలు ఉంటుంది. భూస్వాముల లీజుల క్రింద ఉన్నటువంటి భూమి ఒక్క గుంటూరు జిల్లాలోనే కొన్ని వేల ఎకరాలు ఉన్నాయి. వాటిని ఇంత వరకూ రద్దు చేయలేయలేదు. ఆ ఎసైన్‌మెంటు కమిటీలు ఏమైనాయి? రెవ్యూ చేసేటటువంటి జిల్లా కలెక్టరు ఏమైనారు? రెవ్యూ చేసేటటువంటి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఏమయినారు? గ్రామ కమిటీలు ఏమైనాయి? ఎందుకు చేయడం లేదంటే వాటికి ఉన్నటువంటి స్వభావంలోనే లోపం ఉంది రెండవది దానికి అధ్యక్షులు రెవిన్యూ అధికారులు, ఈ కమిటీలు చెప్పినా తాలూకా తహసిల్దారుకూడా లెక్కచేయకుండా అవతల పడవేసినా ఏరకంగాను సమర్థించుకోలేని, శక్తి లేనటువంటి కమిటీలు అట్లాగే మిగిలి ఉన్నాయి. తరువాత ఈ పోరంబోకులు మొదలయినవి ఉన్నాయి. అటువంటివి కొన్ని కన్వర్ట్ చేస్తే కాని ఎసైన్‌మెంటుకు వీలుకాదు. అవి రెవెన్యూ అధికారులు చేయాలి. వాటిని త్వరగా పూర్తి చేయరు. అందువల్ల ఇవి అమలు జరగకుండా ఉన్నాయి. ఆలస్యం జరుగుతున్నది. మొత్తం సుమారు 40 లక్షల ఎకరాలు బంజరు పంపిణీకి అవకాశం ఉంటే 25 సంవత్సరాలయిన తరువాత ఈ వేళ మళ్లీ రెవ్యూచేస్తామని చెబితే మేము సంతృప్తి పడము, అది తప్పించుకొనడానికి మార్గం తప్పితే ఇంకొకటికాదు. కాంగ్రెసు తరఫునుంచికూడా లేచి మాట్లాడిన ప్రతి ఒక్కరూ 25 సంవత్సరాల తరువాత పంపిణీ జరగకపోవడానికి కారణం ఏమిటని నిగ్గదీసి

ప్రభుత్వాన్ని అడుగుతున్నారు ఈ వేళ ఇలాంటివన్నీ కూడా సమరు గమనించకుండా రెవ్యూ కమిటీలు చేశాము అని చెప్పడంవల్ల సమస్య పరిష్కారంకాలేదు. వాటిని పరిష్కారం చేయడంకోసం నేను కొన్ని సూచనలు ఇస్తున్నాను విలేజి ఆఫీసరులను ఎక్కడ బంజరులు ఉన్నా, బంజరులలో ఆక్యుపై చేసుకొని ఎవరున్నా అలాంటి వివరాలన్నీ కూడా సర్వే చేసి స్కెచెస్‌ను 15, 20 రోజుల లోపల మీరు మా ఆఫీసుకు సబ్‌మిట్ చేయకపోతే మీ ఉద్యోగం పోతుందని చెప్పాలి. గ్రామ కరణాలు, మునసబులు లంచాలు బాగా తింటున్నారు పనులు జరగడంలేదు ఎసైన్‌మెంటు జరగడంలేదు ప్రభుత్వం ఇప్పటికైనా బంజరులను పంచాలి అనే సదుద్దేశంతో ఉంటే ఇలాంటి కమిటీని వేసే అవకాశం ఉంటుంది కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వం దీనిని అంగీకరించాలని లేకపోతే కాంగ్రెసులో ఉన్నటువంటి సభ్యులు కూడా ఈ తీర్మానాన్ని బలపరిచి ఏకగ్రీవంగా ప్రభుత్వాన్ని చేయించేట్టుగా చర్య తీసుకోవాలని సభ్యులందరికి మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker :—In view of the Minister's reply are you withdrawing the resolution ?

Sri V. Srikrishna :—The Minister has not promised anything. I am pressing the resolution.

శ్రీ ఎ. భగవంతరావు:—వారు కమిటీలు వేయమంటున్నారు. వచ్చిన చిక్కు అది ఈ ఉన్న కమిటీలకు ఇది ఆల్టర్‌నేటివ్ కాదని మేము చెబుతున్నాము, The entire position has to be reviewed

Mr. Speaker :—I am putting the resolution to vote.

శ్రీ వి. శ్రీకృష్ణ:—వారు చెప్పినదానిలో ఏ కమిటీలు లేవు. జిల్లా కలెక్టరులకు ఇదివరకే ఆ బాధ్యత ఉంది. స్టేట్ లెవల్‌లో వేస్తానని చెప్పి ప్రామిస్ చేస్తామన్నారు. చేస్తే ఆలోచిస్తాము. అది చేశారేమో కనుక్కోండి,

Mr. Speaker :—He is not agreeing for the appointment of a fresh Committee.

(Pause)

Mr. Speaker :—The question is :

"This Assembly recommends to the Government to appoint an Advisory Committee with the Legislators at the District and State levels to suggest immediate steps for the distribution of banjar lands."

The Resolution was declared negatived. A division was demanded and the House divided thus.

Ayes .. 17 ; Noes .. 31 ; Neutrals Nil

The Resolution was negatived.

1-47 p. m. (The House then adjourned till Half-Past Eight of the Clock on Saturday, the 8th April 1972.)